ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

స్టేట్ విజన్

STATE VISION

బుధవారం 2-09-2026 పేజీలు : 16

## మహారాష్ట్రకు అక్రమంగా తరలిస్తున్న 400 బ్యాగుల PDS బియ్యం పట్టివేత

నిజామాబాద్ సెప్టెంబర్01:( విజన్ ఆంధ్ర) నిజామాబాద్ నగరంలోని మంగళవారం మిర్చి కాంపౌండ్‌లో ఉన్న న్యూ పాపులర్ ట్రాన్స్‌పోర్ట్ నుండి సుమారు 400 బ్యాగులు, అందాజా 100 క్వింటాళ్ల ప్రభుత్వ్రాణా బియ్యాన్ని మహారాష్ట్రకు అక్రమంగా తరలిస్తున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు టౌన్--× పోలీసు సిబ్బంది తనిఖీలు నిర్వహించి, ప్రభుత్వ ప్రజా పంపిణీ వ్యవస్థకు (్రాణా) చెందిన బియ్యాన్ని పట్టుకున్నారు. ఈ సందర్భంగా సుమారు 400 బ్యాగులు (అందజా 100 క్వింటాళ్లు) ్రాణా బియ్యాన్ని స్వాధీనం చేసుకుని, అట్టి ట్రాన్స్పోర్ట్ యజమాని జానీ పాషా ను అలాగే అబ్దుల్ లతీఫ్ లను పోలీస్ లు అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు.ప్రభుత్వ్రాణా బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేయడం, నిల్వ చేయడం, ఇతర రాష్ట్రాలకు తరలించడం లేదా విక్రయించడం చట్టవిరుద్ధమని, ఇలాంటి అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని టౌన్--× ంష్ట్రశీ తెలిపారు.....

## పెద్ద శంకరంపేటలో కట్టె మిషన్

# ఇష్టారాజ్యం..!

12 పేజీలో...

**- భారీగా కలప నిల్వలు.. అనుమతులు, రవాణా వివరాలపై ప్రశ్నలు**

**- నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవన్న అధికారులు.. తనిఖీలు మాత్రం ఎక్కడ?**

**- కట్టె మిషన్ వ్యవహారంపై సమగ్ర విచారణకు స్థానికుల డిమాండ్**



పెద్ద శంకరంపేట్, సెప్టెంబర్ 1: విజన్ ఆంధ్ర: పెద్ద శంకరంపేట్ పట్టణ పరిధిలో ఓ కట్టె మిషన్ నిర్వహణ తీరుపై తీవ్ర చర్చ జరుగుతోంది. కట్టె మిషన్ పరిసరాల్లో భారీగా కలపను నిల్వ ఉంచి కార్యకలాపాలు కొనసాగిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి.

## అభివృద్ధి పనులను వేగవంతం చేసి పకడ్బందీగా చేపట్టాలి

11 పేజీలో...

## ఇసుక లారీల కింద నలుగుతున్న ప్రాణాలు

16 పేజీలో...

## రాజకీయాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధే లక్ష్యం

### -ఎంపీ రఘునందన్ రావు



దౌల్తాబాద్,సెప్టెంబర్ 1(విజన్ ఆంధ్ర): మండల పరిధిలోని మహమ్మద్‌షాపూర్, కోనాపూర్, ముబారాస్‌పూర్ గ్రామాల్లో ఉపాధిహామీ పథకం నిధులతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్‌రావు శంకుస్థాపన చేశారు. ఆయా గ్రామాల్లో సుమారు రూ.50 లక్షల వ్యయంతో వివిధ అభివృద్ధి పనులను చేపట్టనున్నట్లు తెలిపారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్‌రావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను మెరుగుపరచడమే ప్రధాని నరేంద్ర మోదీ లక్ష్యమన్నారు. ఉపాధిహామీ పథకం ద్వారా గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టడంతో పాటు స్థానికులకు ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గ్రామాల అవసరాలను గుర్తించి దశలవారీగా అభివృద్ధి పనులు చేపడతామని చెప్పారు. మహమ్మద్‌షాపూర్, కోనాపూర్, ముబారాస్‌పూర్ గ్రామాల్లో మంజూరైన నిధులతో చేపట్టే పనులను నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను సూచించారు. అభివృద్ధి పనుల విషయంలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. గ్రామాల అభివృద్ధికి అందుబాటులో ఉన్న ప్రభుత్వ నిధులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు గంధం ముత్యాలు, అందె రుక్మిణీ రాజిరెడ్డి, కానుగుల విజయస్వామి, మండల అధ్యక్షుడు దేవుడి లావణ్య నర్సింహారెడ్డి,సీనియర్ నాయకులు , కిషన్, భూపాల్ రెడ్డి, రామస్వామిగౌడ్, ముత్యాల శ్రీనివాస్, తిప్పగౌని సత్యనారాయణ, సురేందర్‌రెడ్డి, రమేష్‌తో పాటు వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్,సబ్ ఇన్స్పెక్టర్స్ ఉద్యోగాలకు ఉచిత శిక్షణ స్క్రీనింగ్ టెస్ట్ (పరీక్ష)

### ఉత్తీర్ణతులైన అభ్యర్థులకు పోలీస్ శాఖ తరపున ఉచిత శిక్షణ.... నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య వెల్లడి

నిజామాబాద్,సెప్టెంబర్ 1: ( విజన్ ఆంధ్ర) నిజమాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిదిలోని అభ్యర్థుల కు పోలీస్ శాఖలో నిర్వహించిన కానిస్టేబుల్స్,సబ్ ఇన్స్పెక్టర్ పోస్టుల నియామక పరీక్షలకు సిద్ధం కావడా నికి ఉచిత పోలీస్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, తెలిపారు.నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నిర్వహించిన స్క్రీనింగ్ టెస్ట్ పరీక్ష ఉత్తీర్ణతులైన అభ్యర్థు లు ఉచిత శిక్షణ కోసం నిజామాబాదు లోని ఏఆర్ హెడ్ క్వార్టర్స్ లో సెప్టెంబర్ 3.న ఉదయం 10:గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు మూడు డివిజన్ ల పరిధిలోని నిజామాబాద్,ఆర్మూర్,బోధన్ అభ్యర్థులు హాజరు కావాలని అన్నారు.మంగళవారం అయన ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ..ఈ స్క్రీనింగ్ టెస్ట్ లో ఉత్తీర్ణతులైన అభ్యర్థులు తమ వెంట రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, ఆధార్ కార్డు జిరాక్స్,క్యాస్ట్ సర్టిఫికెట్ జిరాక్స్,ఎస్ఎస్సి మెమో జిరాక్స్,ఇంటర్ మెమో జిరాక్స్,డిగ్రీ మెమో జిరా క్స్,లు తమ వెంట తీసుకొని రావాలని తెలిపారు.నిజా మాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో చేపట్టిన ఈ ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోగలరని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ,ఐ.పీ.ఎస్ తెలియజేశారు.

## డ్రై రన్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి



12 పేజీలో...

**- పనులను వేగవంతం చేయాలి**

**- నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పటేల్**

## టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి గారి కుమారుడు భరత్ సాయి రెడ్డి నిశ్చితార్థం వేడుకల్లో పాల్గొన్న టిపిసిసి ఉపాధ్యక్షులు గాలి అనిల్ కుమార్



విజన్ ఆంధ్ర హత్నూర : తెలంగాణ రాష్ట్ర టి పి సి సి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి గారి కుమారుడు భరత్ సాయి రెడ్డి నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న టిపిసిసి ఉపాధ్యక్షులు గాలి అనిల్ కుమార్ ఈ సందర్భంగా గాలి అనిల్ కుమార్ మాట్లాడుతూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని వారిని ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు

## నర్సాపూర్‌లో జరిగే బీజేపీ మహా ధర్నాను విజయవంతం చేయాలి

హత్నూర మండల్ బిజెపి నాయకుల పిలుపు



విజన్ ఆంధ్ర హత్నూర : భారతీయ జనతా పార్టీ ఆద్వర్యంలో నేడు జరగబోయే బిజెపి మహాధర్నకు ముఖ్య అతిథులుగా మెదక్ ఎంపీ రఘునందన్ రావు గారి సమక్షంలో 22ఎ జాబితా లో చేర్చిన నిషేధిత భూములను తొలగించాలని డిమాండ్ చేస్తూ దీక్ష కార్యక్రమం ను విజయవంతం చేయాలని హత్నుర మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు నాగ ప్రభు గౌడ్ ఆద్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది

ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు రాజా మల్లారెడ్డి సీనియర్ నాయకులు ఓబీసీ మోర్చ మాజీ జిల్లా నాయకులు బిట్ల మహేష్ నర్సాపూర్ అసెంబ్లీ బీజేపీ కొ కన్వీనర్ ఎర్ర సతీష్ రెడ్డి ఖానపూర్ సర్పంచ్ జైపాల్ చందాపూర్ సర్పంచ్ రామరాజు ఉప సర్పంచ్ మహేష్ భారతీయ జనతా పార్టీ నాయకులు తోట రాజు పటేల్ మన్నె అశోక్ గౌడిచెర్ల శ్రీశైలం తలారి మల్లేష్ ముత్తనోళ్ల శేఖర్ కే రాజేష్ శ్రీశైలం ఇంద్రశేఖర్ రెడ్డి హన్మంతు బీజేవైమ్ మండల అధ్యక్షుడు గణేష్ బీజేపీ సోషల్ మీడియా కన్వీనర్ మహంకాళి సుధాకర్ రామరాజు ప్రవీణ్ మాధవ రెడ్డి శ్రీకాంత్ నాగరాజు శివ తదితరులు పాల్గొన్నారు

## ఆర్మూర్ నియోజవర్గంలో ఎస్ ఐ ఆర్ 2 ప్రక్రియను పర్యవేక్షించిన నూడ చైర్మన్ శ్రీ కేశ వేణు గారు..

ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా సెప్టెంబర్ 1 (విజన్ ఆంధ్ర) : ఆర్మూర్ పట్టణంలోని పెరికిట్ మైనారిటీ కమిటీ హాల్లో ఆర్మూర్ నియోజకవర్గంలోని మండలాల్లో సర్ ప్రక్రియ 2 పర్యవేక్షించిన నూడ చైర్మన్ శ్రీ కేశ వేణు గారు నిజామాబాద్ జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు వెంకట్రాం రెడ్డి గారు. వారితో పాటు పాల్గొన్న ఆర్మూర్ పట్టణ కౌన్సిలర్లు ఆసిఫ్ గారు. జెమిల్ గారు. నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు డైరెక్టర్ వాసు గారు. జిమ్మీ రవి గారు. మోసి న్ గారు. సీనియర్ నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్1000 రోజుల పాలనలో హుస్నాబాద్‌కు అభివృద్ధి - కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర సెప్టెంబర్ 1: రాష్ట్రములో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడి 1,000 రోజులు పూర్తిచేసుకున్న సందర్భంగా నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెన్న రాజు అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో గతంలో అభివృద్ధికి నోచుకోని ప్రాంతాలకు ప్రత్యేక ప్రాధాన్యం లభిస్తోందని తెలిపారు. హుస్నాబాద్ పట్టణంలోని ఎల్లమ్మ చెరువు సుందరీకరణ పనులతోపాటు క్రీడలు, యోగాసనాలకు సంబంధించిన విగ్రహాల ఏర్పాటుతో పట్టణానికి కొత్త రూపు వస్తోందన్నారు. కోహెడలో ఇంటిగ్రేటెడ్ స్కూల్, హుస్నాబాద్ లో ఎస్.యూ. ఇంజినీరింగ్ కాలేజీ, జిల్లెల్లగడ్డ అర్బన్ పార్క్, కిషన్ నగర్ ఏటీసీ సెంటర్, అక్కన్నపేట లో ఇండస్ట్రియల్ పార్క్ వంటి ప్రాజెక్టులు నియోజకవర్గ భవిష్యత్ అభివృద్ధికి దోహదపడతాయని పేర్కొన్నారు. . విద్య, పరిశ్రమలు, పర్యాటకం, క్రీడలు, మౌలిక వసతుల పరంగా హుస్నాబాద్‌ను మరింత అభివృద్ధి చేయడమే మంత్రి పొన్నం ప్రభాకర్ లక్ష్యమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ 1,000 రోజుల పాలనలో కనిపిస్తున్న అభివృద్ధి మార్పులు ప్రారంభం మాత్రమేనని, రాబోయే రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు చేపట్టి హుస్నాబాద్‌ను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని వెన్న రాజు తెలిపారు.

## ఓటర్ల సమస్యల పరిష్కారానికే సందర్శన

**- నిర్మల్ కాంగ్రెస్ ఇంచార్జి కూచాడి శ్రీహరి రావు**

**- బీరవెల్లి, ప్యారామూర్ గ్రామాల్లో ఎస్ ఐ ఆర్ సవరణ ప్రక్రియపై అవగాహన**

?సారంగాపూర్ సెప్టెంబర్ 01 (విజన్ ఆంధ్ర) : ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో భాగంగా సాంకేతిక సమస్యలు ఎదుర్కొంటున్న ఓటర్లకు భరోసానిచ్చేందుకు నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కూచాడి శ్రీహరి రావు విస్తృతంగా పర్యటించారు. ఇందులో భాగంగా మండల పరిధిలోని బీరవెల్లి, ప్యారామూర్ గ్రామాలను సందర్శించి స్థానిక ప్రజలతో సమావేశమయ్యారు.

ఎస్ ఐ ఆర్? ప్రక్రియలో భాగంగా అనామలీస్ తేడాలు మరియు నో మ్యాపింగ్ నోటీసులు వచ్చిన ఓటర్లకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నమోదు చేసుకోవాల్సిన విధానంపై ఆయన క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కూచాడి శ్రీహరి రావు మాట్లాడుతూ... అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కును పరిరక్షించడమే లక్ష్యంగా కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఏ లు పని చేయాలని పిలుపునిచ్చారు. నోటీసులు అందుకున్న ఓటర్లు ఆందోళన చెందకుండా అధికారులకు అవసరమైన పత్రాలు సమర్పించి సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ మున్సిపల్ కో-ఆప్షన్ మెంబర్ గాజుల రవికుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ హాది, సర్పంచ్‌లు వరలక్ష్మి, లక్ష్మణ్, భూమారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాజేశ్వర్, గంగాధర్, మషీర్, మధుకర్, లింగారెడ్డి, రవీందర్ రెడ్డి, మహిపాల్, విలాస్ రావు, సోహెల్, మల్లేష్, భోజన్న, కాంగ్రెస్ పార్టీ బిఎల్ఏ లు సిరాజోద్దీన్, శ్రీధర్, సాయన్న తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**-పిఆర్టియు మర్క్యూక్ మండల అధ్యక్షులు ఎన్.రామకృష్ణ రెడ్డి**

**-ప్రధాన కార్యదర్శి తుమ్మ కుమార్**



మర్కుక్ సెప్టెంబర్ 01,(విజన్ ఆంధ్ర ) :ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సుదీర్ఘకాల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం నాడు హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద పిఆర్టియూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చేపట్టిన మహా ధర్నా కార్యక్రమంలో మర్క్యూక్ మండలానికి చెందిన ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లి తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మర్క్యూక్ మండల పిఆర్టియూ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన పెండింగ్ డిఏ లను వెంటనే విడుదల చేయాలని,నూతన పిఆర్‌సి నివేదికను అమల్లోకి తేవాలని వారు డిమాండ్ చేశారు. అలాగే సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని,ఉపాధ్యాయుల 2003 ఉపాధ్యాయులకు పాత మెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. మండలం నుండి తరలివెళ్లిన ఉపాధ్యాయులు ఇందిరా పార్క్ వద్ద నిర్వహించిన నిరసనలో చురుగ్గా పాల్గొని,ఉపాధ్యాయుల ఐక్యతను చాటారన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి ఉపాధ్యాయుల సమస్యలపై సానుకూల నిర్ణయం తీసుకోకపోతే రాబోయే రోజుల్లో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మర్క్యూక్ మండల పిఆర్టియు అధ్యక్షులు ఎన్.రామకృష్ణారెడ్డి,కార్యదర్శి తుమ్మ కుమార్,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు షాబుద్దీన్,మండల మహిళా ఉపాధ్యక్షురాలు ఉమా రాణి, పిఆర్టియు సీనియర్ నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి,డి.రవీందర్,ఎ.కనకారావు,సంధ్యారాణి,భూపతి రెడ్డి,మధు,సంతోష్ కుమారి,అన్నపూర్ణ,ప్రత్యూష,మోతీరామ్,వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పాలమాకులలో జై గౌడ్ ఉద్యమం గ్రామ కమిటీ ఏర్పాటు



నంగునూరు ,సెప్టెంబర్ 01 విజన్ ఆంధ్ర : సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం పాలమాకుల గ్రామంలో గౌడ సంఘం సభ్యుల సమక్షంలో జై గౌడ్ ఉద్యమం ఆధ్వర్యంలో విలేజ్ కమిటీని ఏర్పాటు చేశారు. జై గౌడ్ ఉద్యమం సిద్దిపేట జిల్లా అధ్యక్షులు గంధపు హరి గౌడ్, ముస్కిర్ పరుశురాం గౌడ్ సమక్షంలో నూతన కమిటీని ప్రకటించారు.

నూతన కమిటీగా జై గౌడ్ ఉద్యమం పాలమాకుల గ్రామ అధ్యక్షుడిగా దుంబాల ప్రభాకర్ గౌడ్, ఉపాధ్యక్షుడిగా రంగు రమేష్ గౌడ్, యూత్ అధ్యక్షుడిగా యాదండ్ల శివ గౌడ్, యూత్ ఉపాధ్యక్షుడిగా యాదండ్ల చిన్న బాల నర్సింలు గౌడ్లను నియమించారు.

ఈ సందర్భంగా జై గౌడ్ ఉద్యమం నాయకులు మాట్లాడుతూ గౌడ పెద్దలను గౌరవిస్తూనే యువతకు ప్రాధాన్యత కల్పించడం ద్వారా గౌడ సమాజ అభివృద్ధి, ఐక్యత, రాజకీయ అవకాశాలను మరింత బలోపేతం చేయవచ్చని అన్నారు. గౌడుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తూ, సమాజానికి చెందిన ఎక్కువ మందిని చట్టసభల్లోకి తీసుకువెళ్లే విధంగా కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. జై గౌడ్ ఉద్యమం జాతీయ అధ్యక్షులు డాక్టర్ వట్టికూటి రామారావు గౌడ్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గుండ్రాతి నారాయణ గౌడ్, మహారాష్ట్ర రాష్ట్ర అధ్యక్షులు సిల్వర్ నారాయణ గౌడ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు చిట్టిబొమ్మ కిషోర్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు గన్నేబోయిన చంద్రం గౌడ్తో పాటు రాష్ట్ర కమిటీ సభ్యులు కలిసి ఈ నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు. అన్ని జిల్లాల్లో జిల్లా అధ్యక్షులు, యువత అధ్యక్షుల కమిటీల్లో అవసరమైన మార్పులు, చేర్పులు చేపట్టి, ఉద్యమం కోసం కష్టపడి పనిచేసిన వారికి గుర్తింపు ఇవ్వడంతో పాటు కొత్తవారికి అవకాశాలు కల్పించేలా ప్రణాళిక రూపొందిస్తున్నట్లు నాయకులు తెలిపారు. అదేవిధంగా గౌడ పెద్దలు, యువత, మహిళలు, ఉద్యోగ సంఘాల నాయకులు, ప్రచార కమిటీతో పాటు వివిధ విభాగాలకు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. గౌడ సమాజ హక్కుల సాధన కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పాలమాకుల గ్రామంలో కమిటీ ఏర్పాటుకు సహకరించిన గౌడ సంఘం సభ్యులందరికీ జై గౌడ్ ఉద్యమం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

# సెప్టెంబర్ 12న లోక్ అదాలత్



**చిన్న చిన్న కేసుల పరిష్కారానికి సువర్ణావకాశం - ఎస్సై మహేందర్ రెడ్డి.**

తొర్రూరు సెప్టెంబర్ 01(విజన్ ఆంధ్ర) తొర్రూరు: ప్రజలకు మరింత చేరువగా న్యాయసేవలను అందించేందుకు తెలంగాణ రాష్ట్ర,పోలీసుల,ఆధ్వర్యంలో ఈనెల సెప్టెంబర్ 12వ తేదీన లోక్ అదాలత్ నిర్వహించనున్నారు ఈ మేరకు తొర్రూరు సబ్ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి ఒక ప్రకటనలో ప్రజలకు ముఖ్యమైన సమాచారాన్ని తెలియజేశారు ఈ లోక్ అదాలత్ ద్వారా ప్రజలకు సంబంధించిన లేదా వారిపై నమోదైనచిన్నచిన్న,కేసులనుఇరువర్గాల,అంగీకారంతో రాజీమార్గంలో, ఎలాంటి, ఖర్చులేకుండా, త్వరితగతిన, పరిష్కరించుకునే, అద్భుతమైనఅవకాశం, కల్పించబడుతుంది కోర్టుల చుట్టూ తిరిగే సమయాన్ని ధనాన్ని ఆదా చేసుకునేందుకు ఇది ఎంతగానో,ఉపయోగపడుతుందని ఎస్ఐ పేర్కొన్నారు కావున తమపై ఉన్న చిన్న చిన్న వివాదాలు లేదా సివిల్ కాంపోనెంట్ క్రిమినల్ కేసులను, సామరస్య పూర్వకంగా, ముగించుకోవాలనుకునే సంబంధితవ్యక్తులు, ఈ అవకాశాన్ని, సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు కేసుల పరిష్కారం కోసం మరియు పూర్తి వివరాల కొరకు వెంటనే మన తొర్రూరు పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని తొర్రూరు ఎస్ఐ మహేందర్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# కల్వకుర్తిలో పట్టణ గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వీరబోనం

## పోతురాజు స్వామికి భక్తి శ్రద్ధలతో వీరబోనం సమర్పించిన గౌడ సంఘం సభ్యులు

కల్వకుర్తి, ఆగస్ట్ 01,(విజన్ ఆంధ్ర ప్రతినిధి): కల్వకుర్తి పోచమ్మ బోనాల జాతరలో ప్రధాన ఘట్టమైన వీరబోనం కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. పట్టణ గౌడ సంఘం ఆధ్వర్యంలో ఈ వీరబోనాన్ని తీయడం జరిగింది. అమ్మవారికి రక్షగా నిలిచే పోతురాజు స్వామికి గౌడ సంఘం సభ్యులు భక్తి శ్రద్ధలతో వీరబోనం సమర్పించారు. డప్పు వాయిద్యాలు, శివసత్తుల పూనకాల నడుమ వీరబోనాన్ని తలపై ఎత్తుకుని ఆలయం చుట్టూ ఊరేగిస్తూ తమ భక్తిని చాటుకున్నారు.

ఈ వీరబోనం కార్యక్రమంలో పట్టణ గౌడ సంఘం నాయకులు పానుగంటి శ్రీనివాస్ గౌడ్, సోమయ్య గౌడ్, రఘు రాములు గౌడ్ స్వామి గౌడ్, వెంకటయ్య గౌడ్, కార్యంగ శ్రీనివాస్ గౌడ్, కాకునూరి వెంకటయ్య గౌడ్, జంగయ్య గౌడ్, గిరి గౌడ్ తో పాటు గౌడ సంఘం సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వీరబోనం తిలకించేందుకు పట్టణ ప్రజలు, భక్తులు తరలివచ్చారు. పోతురాజు స్వామికి వీరబోనం సమర్పించడం కల్వకుర్తి బోనాల్లో అనాదిగా వస్తున్న ఆచారంగా కొనసాగుతోంది.

# రేవూరి పుట్టినరోజు వేడుకలు...



హనుమకొండ జిల్లా పరకాల విజన్ ఆంధ్ర సెప్టెంబర్ 1 : మంచిని ప్రోత్సహిస్తూ, చెడును దరికి రానివ్వకుండా తనదైన శైలిలో పరకాల నియోజకవర్గంను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తూ, పదవులు శాశ్వతంకాదు ప్రజల శ్రేయస్సే ముఖ్యమని భావించే నాయకుడు, మృదుస్వభావి, ప్రజానాయకుడు, కాంగ్రెస్ పార్టీని మరింతగా బలోపేతంచేస్తూ, "వినయ-విధేయ-రామ"నానుడితో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ. ఎనుముల రేవంత్ రెడ్డి సహకారంతో "బుల్లెట్ లాగా దూసుకెళ్తున్న" పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఈరోజు శ్రీ కుంకుమేశ్వర స్వామి వారి ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ శ్రీ. కొలుగూరి రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో, ఆలయ అర్చకులు సంపత్ కుమార్ శర్మ "ఆయుష్య హోమం" ఘనంగా నిర్వహించగా టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కమిటీ వైస్-చైర్మన్ డాక్టర్. మడికొండ శ్రీను గారు పాల్గొని పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్.మడికొండ శ్రీను మాట్లాడుతూ మాట్లాడుతూ రేవూరి ప్రకాష్ రెడ్డి నిండు నూరేళ్ళు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆ భగవంతుణ్ణి వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ డైరెక్టర్లు, ముఖ్య నాయకులు, అభిమానులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల భవిష్యత్తుకు సామాజిక భద్రత కల్పించాలి




వెంకటాపురం సెప్టెంబర్ 01( విజన్ ఆంధ్ర):సెప్టెంబర్ 1ను పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ మంగళవారం వెంకటాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ, ఉద్యోగుల పదవీ విరమణ అనంతరం సామాజిక భద్రత కల్పించే పాత పెన్షన్ విధానం ఓపీఎస్ ను పునరుద్ధరించాలని, సిపిఎస్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పెన్షన్ అనేది ఉద్యోగుల భవిష్యత్కు భరోసా అని, దీర్ఘకాలం ప్రభుత్వానికి సేవలందించిన ఉద్యోగులకు పదవీ విరమణ అనంతరం గౌరవప్రదమైన జీవితం కల్పించే విధంగా పెన్షన్ విధానం ఉండాలని పేర్కొన్నారు.

నల్ల బ్యాడ్జీలు ధరించడం ద్వారా తమ నిరసనను ప్రభుత్వానికి తెలియజేస్తూ, ఉద్యోగులు--ఉపాధ్యాయుల న్యాయమైన పెన్షన్ హక్కు కోసం ఐక్యంగా పోరాడుతామని తెలిపారు.

పెన్షన్ మా హక్కు -- భిక్ష కాదు అని అన్నారు.

ఈ కార్యక్రమంలో బి జయరాం ,జె సుజాత, సిహెచ్.నరసింహారావు, జివెంకటేశ్వర్లు,వంశీ,వెంకటేష్ నాగమణి,బిక్షమణి,జి రాందేవ్, హరి సింగ్ తదితరులు పాల్గొన్నారు...



**హనుమకొండ జిల్లా పరకాల విజన్ ఆంధ్ర నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత నిత్యం ప్రజలకు అనేక సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు అందిస్తున్న అభివృద్ధి ఎంతో ముందుకు నడిపిస్తున్న ప్రజానాయకుడు పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి గారి జన్మదిన సందర్భంగా పరకాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రక్తదానం చేసిన పరకాల ఎస్సీ సెల్ అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి**

# అవసరమైన పత్రాలను బీఎల్వోకు అందించాలి

## తహసిల్దార్ పి.సతీష్ కుమార్

మందమర్రి, రామకృష్ణాపూర్,సెప్టెంబర్ 1 (విజన్ ఆంధ్ర) : నోటీస్ అందిన ఏడు రోజుల్లో అవసరమైన పత్రాలను సంబంధిత బీఎల్వోకు అందించాలని మందమర్రి తహసిల్దార్ పి.సతీష్ కుమార్ తెలిపారు.మంగళవారం స్థానిక 18 వ వార్డు పరిధిలోని బూత్ నెంబర్ 59,75లో వచ్చిన 491 నోటీసులను ఓటర్లకు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అసంపూర్ణ వివరాలు లేదా మ్యాపింగ్ సరిగ్గా లేకపోతే ఈ నోటీసులు వచ్చినట్లు చెప్పారు. పేరు,చిరునామా,కుటుంబ సభ్యుల వివరాలతో పాటు సరైన ధ్రువీకరణ పత్రాలను ఆధార్,పాస్పోర్ట్ తదితర సర్టిఫికెట్లు బీఎల్వోకు చూపించాలన్నారు.నోటీస్ వస్తే మీ ఓటు పోయినట్లు కాదు,కేవలం వివరాలను సరిచూసే సరికొత్త ప్రక్రియ మాత్రమేనని పేర్కొన్నారు.



ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ పల్లె శ్రీదేవి,మాజీ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు,ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీనివాస్,బీఎల్వో మంగ,రాజేశ్వరి,రాజు,ఇబ్రహీం, నాగరాజు,రవీందర్ పాల్గొన్నారు.

ఐఅంజూశ్రీఐఎఐఅన్ర ×వీ+-20260901-ఔా1040.ఎజూన్ర.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

## ఎమ్మార్వో నాగయ్యకు వినతి పత్రం అందజేసిన ధర్మ సమాజ్ పార్టీ నేతలు

షాద్‌నగర్ , విజన్ ఆంధ్ర, సెప్టెంబరు 1 : తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ధర్మ సమాజ్ పార్టీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు షాద్‌నగర్ మండల వీ=ూ నాగయ్య కు వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 30 లక్షల మంది విద్యార్థులకు సంబంధించిన దాదాపు రూ. 14 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. బకాయిలు విడుదల కాకపోవడంతో ముఖ్యంగా పేద, బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు కళాశాలల్లో ఫీజులు చెల్లించలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజుల సమస్యతో కొందరు విద్యార్థులు చదువులను మధ్యలోనే నిలిపివేసే పరిస్థితి ఏర్పడుతోందన్నారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం పెండింగ్ బకాయిలను తక్షణమే చెల్లించాలని కోరారు. అలాగే కళాశాలలకు ఫీజులు చెల్లించలేదనే కారణంతో విద్యార్థుల సర్టిఫికెట్లను యాజమాన్యాలు నిలిపివేయకుండా ప్రభుత్వం ప్రత్యేక



జీవో జారీ చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు ఎలాంటి ఆటంకాలు లేకుండా ఉన్నత విద్యను కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు నరసింహులు, జయప్రసాద్, వర్కర్, మండల అధ్యక్షుడు కంసాలపల్లి చెన్నయ్య, మండల నాయకుడు దుస్సల్ నరసింహులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ జిల్లా కోశాధికారి మల్లేష్ మహారాజు, ఫరూఖ్‌నగర్ మండల జేఏసీ కన్వీనర్ సింగపాగా శివకుమార్, జిల్లా మీడియా ఇన్‌చార్జి శివకుమార్, మండల నాయకులు యాదయ్య, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# హామీల అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తాం

- కేటీఆర్ పిలుపుతో నేటి నుంచి బీఆర్ఎస్ నిరసనలు
- కుత్బుల్లాపూర్‌లో జోనల్ కమిషనర్ కార్యాలయం ఎదుట ఆందోళన
- ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్
- భారీగా తరలిరావాలని పార్టీ శ్రేణులకు పిలుపు

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 1 (విజన్ ఆంధ్ర) : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు నేటి నుంచి సెప్టెంబర్ 10వ తేదీ వరకు వివిధ నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు. అందులో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో నేడు ఉదయం 10 గంటలకు జోనల్ కమిషనర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించనున్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్ చేస్తూ పార్టీ శ్రేణులు ఆందోళన చేపట్టనున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో తీవ్ర జాప్యం జరుగుతోందని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. రైతులు, మహిళలు, నిరుద్యోగులు, పేదలు, యువతతో పాటు వివిధ వర్గాల ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. నేటి నిరసన కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, అనుబంధ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కార్యాలయం పిలుపునిచ్చింది. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని నిలదీస్తామని, ప్రజా సంక్షేమం కోసం బీఆర్ఎస్ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని పార్టీ నాయకులు పేర్కొన్నారు.

# డాకూరి గ్రామంలో వెలసిన శ్రీ పోచమ్మ తల్లి

## ఘనంగా బోనాల పండుగ

జోగుపేట విజయనగర సెప్టెంబర్ 01 : డాకూరు గ్రామంలో వెలసిన శ్రీ పోచమ్మ తల్లికి జరుగుతున్న బోనాలు పండుగ లో భాగంగా మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ సంగారెడ్డి జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి మంజు జయపాల్ రెడ్డి గారి నివాసం నుంచి అమ్మవారికి బోనం తీశారు ఈ బోనాల పండుగ లో పాల్గొన్న మాజీ డిసిసిబి వైస్ చైర్మన్ పి. జైపాల్ రెడ్డి, సినీ హీరో పి. జయంత్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ డిబి నాగభూషణం, సర్పంచ్ వసంత్ రెడ్డి, బి ఆర్ ఎస్ నాయకులు అర్జునయ్య, మాజీ సర్పంచ్ సీనియర్ నాయకులు నాయకులు తెలంగాణ ఉద్యమకారుడు శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి జన్మదిన వేడుకలు



హనుమకొండ జిల్లా పరకాల విజన్ ఆంధ్ర సెప్టెంబర్ 1: పరకాల అభివృద్ధి ప్రదాత,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,మచ్చలేని మహోనుభావుడు లిపరకాల శాసనసభ్యులు ప్రకాష్ రెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకొని లిపరకాల పట్టణ అధ్యక్షులు ఒంటేరు శ్రావణ్ కుమార్ అధ్యక్షతన పాత మున్సిపాలిటీ ఎదురుగా కేక్ మరియు మహా అన్నదానాన్ని నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన లిపరకాల మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్ కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది . ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ పరకాల పట్టణంతోపాటుగా,పరకాల నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్న గౌరవ శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆ భగవంతుని కృపతో కలకాలం ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో విరజిల్లుతూ ఇంకా ఎన్నో ఉన్నతమైన పదవులను అనుభవించాలని ఆకాంక్షిస్తూ గౌరవ శాసనసభ్యులు కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఏకు దివ్య విద్యాసాగర్,కౌన్సిలర్స్ కొయ్యడ శ్రీనివాస్,బండి శ్రీధర్,సుదమల్ల రమేష్,అల్లె దశరథం,గూడెల్లి సదన్న,నల్లెల్ల కుమార్,పాలకుర్తి శ్రీనివాస్,బొచ్చు మాధవిలత మరియు పసుల రమేష్ బొచ్చు సాల్మన్,గొడుగు నాగరాజు,జిల్లా కమిటీ సభ్యులు ఎండి జాఫర్ రిజ్వీ,పాడి కల్పనా దేవి,కొక్కిరాల స్వాతి,పసుల విజయ, సమన్వయ కమిటీ సభ్యులు ఎండి రంజాన్ చందుపట్ల రాఘవరెడ్డి,మడికొండ సంపత్ మరియు పంచగిరి జయమ్మ లక్కం వసంత మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తాం

- ఫీజుల బకాయిలతో విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు
- ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఉన్నత విద్యకు దూరమవుతున్న విద్యార్థులు
- సమస్యను అసెంబ్లీ దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మెల్యేకు ఏబీవీపీ వినతి
- విద్యార్థుల పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తానని హామీ ఇచ్చిన కేపీ. వివేకానంద్



కుత్బుల్లాపూర్, సెప్టెంబరు 1 (విజన్ ఆంధ్ర): విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపులో ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య ధోరణితో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తామని బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ తెలిపారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు సకాలంలో విడుదల కాకపోవడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఏబీవీపీ సభ్యులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు మంగళవారం చింతల్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్‌ను ఏబీవీపీ ప్రతినిధులు కలిసి వినతిపత్రం అందజేశారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయడంతో పాటు, భవిష్యత్తులో చెల్లింపులు సకాలంలో జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఏబీవీపీ ప్రతినిధులు మాట్లాడుతూ.. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు పెండింగ్‌లో ఉండటంతో పలు విద్యాసంస్థల్లో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన విద్యార్థుల విద్యాభ్యాసానికి ఫీజు రీయింబర్స్‌మెంట్ ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బకాయిలను విడుదల చేయాలని కోరారు. వినతిపత్రాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ మాట్లాడుతూ.. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపుల్లో ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిని అసెంబ్లీలో ప్రశ్నిస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదలకు కృషి చేస్తానని తెలిపారు. విద్యార్థులకు న్యాయం జరిగే వరకు వారి పక్షాన పోరాడుతామని స్పష్టం చేశారు.

# హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

- బీఆర్‌టీయూ రాష్ట్ర కార్మిక నాయకుడు, శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి ధ్వజం
- ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలి
- సంక్షేమ పథకాలను నిలిపివేసి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శ
- అభివృద్ధి, సంక్షేమంపై దృష్టి సారించకుండా డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని ఆరోపణ



బాచుపల్లి సెప్టెంబర్ 1 (విజన్ ఆంధ్ర): ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీఆర్‌టీయూ రాష్ట్ర కార్మిక నాయకుడు, శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి విమర్శించారు. నిరుద్యోగ భృతి, ఉద్యోగాల కల్పన, విద్యార్థులు, రైతులు, మహిళలు, వృద్ధులు, వికలాంగులు, కార్మికులకు ఇచ్చిన హామీల పరిస్థితి ఏమిటని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వంద రోజుల్లో ఆరు హామీలను అమలు చేస్తామని ఎన్నికల సమయంలో విస్తృతంగా ప్రచారం చేసిందని రవి గుర్తుచేశారు. అయితే ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో జాప్యం జరుగుతోందని ఆరోపించారు. నిరుద్యోగులకు నెలకు రూ.4 వేల భృతి, ఏడాదికి 5 లక్షల ఉద్యోగాలు, మెగా డీఎస్సీ ద్వారా 25 వేల ఉద్యోగాలు, విద్యా భరోసా కార్డు కింద రూ.5 లక్షలు, విద్యార్థినులకు స్కూటీలు వంటి హామీలను ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. రైతుబంధు కింద ఎకరాకు రూ.15 వేలు, కౌలు రైతులకు రూ.15 వేలు, వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు, వడ్లకు రూ.500 బోనస్, మహిళలకు నెలకు రూ.2,500, వృద్ధులకు రూ.4 వేల పింఛన్, వికలాంగులకు రూ.6 వేల పింఛన్ వంటి హామీలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని కోరారు. కళ్యాణలక్ష్మి పథకంలో తులం బంగారం ఇస్తామని చెప్పిన హామీని కూడా అమలు చేయాలని అన్నారు. ఆటో, క్యాబ్ డ్రైవర్లకు సంవత్సరానికి రూ.12 వేల ఆర్థిక సహాయం, దళిత బంధు కింద రూ.12 లక్షలు, ఏడాదిలోపు ఐదు లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వంటి హామీల అమలు పరిస్థితిపై ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని రవి డిమాండ్ చేశారు. రాష్ట్రంలో యూరియా కొరత, విద్యుత్ కోతలు వంటి సమస్యలపై ప్రభుత్వం తక్షణమే దృష్టి సారించాలని ఆయన అన్నారు. రాజీవ్ యువ వికాసం విషయంలోనూ యువతకు ఇచ్చిన హామీలను సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం 30 నెలల్లోనే భారీగా అప్పులు చేస్తూ తెలంగాణను అప్పుల ఊబిలోకి నెడుతోందని రవి ఆరోపించారు. ప్రభుత్వ విధానాలపై ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోందని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో అమలైన కొన్ని సంక్షేమ పథకాలను నిలిపివేయడం లేదా వాటి అమలులో జాప్యం చేయడం సరికాదన్నారు. ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం అందించడమే ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని రవి అన్నారు. హామీలను అమలు చేయకుండా ప్రచార ఆర్భాటాలకు పరిమితం కాకుండా ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని సూచించారు. అభివృద్ధి, సంక్షేమం అందించడంలో ప్రభుత్వం విఫలమైతే ప్రజల తరఫున ప్రశ్నిస్తామని, ప్రజా సమస్యలపై ఉద్యమిస్తామని ఆయన స్పష్టం చేశారు. “ప్రశ్నిస్తున్న తెలంగాణ” పేరుతో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం కొనసాగిస్తామని రవి తెలిపారు.



# బోరు మోటర్ సొంత నిధులతో వేయించి ప్రారంభించిన ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు రఫీ

చేగుంట విజన్ ఆంధ్ర 2 మెదక్ జిల్లా చేగుంట మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామంలో ముదిరాజ్ భవనం కమిటీ హాల్ ఆవరణలో మండల ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షులు, చేగుంట ఉప సర్పంచ్, పేదల పెన్నిధి మహమ్మద్ రఫీ సొంత నిధులతో బోరు వేయించడంతో పాటు మోటర్ ను దింపించారు. మంగళవారం రోజు బోరు మోటర్ ను ప్రారంభించిన అనంతరం మహమ్మద్ రఫీ మాట్లాడుతూ

వివిధ గ్రామాలలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు సొంత నిధులతో అనేక అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇబ్రహీంపూర్ గ్రామం ముదిరాజ్ సంఘం సభ్యులు కోరిక మేరకు వారికి బోరు మోటర్ వేయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బేగంపేట జగదీశ్వర్ ఉప సర్పంచ్ చౌదరి శ్రీనివాస్ సంఘ సభ్యులు మాజీ సర్పంచ్ నాగభూషణం, కత్తుల రాజు, మల్లేశం, రాములు గడ్డ చంద్రం, గడీల రాజు ,అక్కల మహేష్ ,మల్లేశం నీల నర్సింలు, వార్డు సభ్యులు,భిక్ష పతి వంశీ ,కుల బంధువులు తదితరులు పాల్గొన్నారు

# బీజేపీ కార్యాలయంపై దాడి.. భగ్గుమన్న కమలం

**- షాపూర్‌నగర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం**

**- దాడులను ఖండిస్తూ బీజేపీ శ్రేణుల నిరసన..**

**- ప్రభుత్వ వైఖరిపై ఆగ్రహం**

షాపూర్‌నగర్, సెప్టెంబర్ 1 (విజన్ ఆంధ్ర): బీజేపీ పార్టీ కార్యాలయంపై జరిగిన దాడిని నిరసిస్తూ బీజేపీ శ్రేణులు ఆందోళన చేపట్టాయి. మేడ్చల్--మల్కాజిగిరి అర్బన్ అధ్యక్షుడు గిరివర్ధన్‌రెడ్డి అధ్యక్షతన షాపూర్‌నగర్ చౌరస్తా వద్ద ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. పెద్ద సంఖ్యలో బీజేపీ, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రాజకీయ పార్టీల కార్యాలయాలపై దాడులకు పాల్పడటం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. ఇలాంటి ఘటనలకు ప్రభుత్వం తావివ్వకూడదని, దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య పద్ధతుల్లో రాజకీయ కార్యకలాపాలు నిర్వహించేందుకు అన్ని పార్టీలకు సమాన అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ఎస్. మల్లారెడ్డి, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు జె.కె. శేఖర్‌యాదవ్, వడ్డేపల్లి రాజేశ్వర్‌తో పాటు బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# టీజీఇ జేఏసీ ఆధ్వర్యంలో సిపిఎస్ రద్దుచేసి ఓపిఎస్ అమలు చేయాలి

## నిరసన వ్యక్తం చేస్తున్న ఉద్యోగ సంఘాల నాయకులు

చేగుంట విజన్ ఆంధ్ర సెప్టెంబర్ 1 : టీజీఇ జేఏసీ ఆధ్వర్యంలో గతంలో ప్రకటించిన విధంగా నేడు రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కేంద్రాలలో మండల కేంద్రాలను సిపిఎస్ ని రద్దుచేసి ఓ పి ఎస్ ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు అదేవిధంగా ప్రభుత్వం హామీ ఇచ్చిన 59 హామీలను కచ్చితంగా ఈ ఐదు హామీలను నెరవేర్చాలని ఈ సందర్భంగా జేఏసీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు తక్షణమే సిపిఎస్ ను రద్దు చేస్తూ పెండింగ్ డీఏలను విడుదల చేస్తూ మంచి ఫిట్మెంట్తో పిఆర్సిని వెంటనే ప్రకటించాలని ఈ సందర్భంగా ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం నాయకులు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మార్వో బాల్ లక్ష్మి ఎంఈఓ నీరజ ఎంపీడీవో విజయ్ శ్రీనివాస్ ఆఫీస్ సిబ్బంది మరియు ఎస్ టి యు టి ఎస్, టీ ఆర్ టీ యఫ్ ఏపీటీఎఫ్, యుటిఎఫ్, ఉపాధ్యాయ ససంఘాల అధ్యక్ష కార్యదర్శులు, పెంటా గౌడ్, మనోహర్ రావు, జగన్ లాల్,నర్సింహా రావు, యాదగిరి, బాలపోచయ్య నాయకులు నర్సింలు నగేష్, సురేందర్, సిద్దిరాములు, కిషన్, సుధాకర్ రెడ్డి, పాషా,సలీం తదితరులు పాల్గొన్నారు ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు



# అష్ట గ్రామ అభివృద్ధికి మహా ప్రణాళిక

## మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం.. ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం

ముధోల్ :సెప్టెంబర్ 01 (విజన్ ఆంధ్ర): గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుంటూ అష్ట గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు సమగ్ర ప్రణాళిక అవసరమని గ్రామస్థులు అభిప్రాయపడుతున్నారు. గ్రామంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను మెరుగుపరచడంతో పాటు, దీర్ఘకాలికంగా ఉపయోగపడే అభివృద్ధి పనులకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరుతున్నారు.

**రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యం**

అష్ట గ్రామంలో అంతర్గత రహదారులు, ప్రధాన రహదారుల అభివృద్ధి, అవసరమైన చోట్ల సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. వర్షాకాలంలో రోడ్లపై నీరు నిలిచిపోకుండా సరైన కాలువల నిర్మాణం చేపట్టాలని, దెబ్బతిన్న రహదారులకు మరమ్మతులు చేయాలని సూచిస్తున్నారు. గ్రామంలోని ప్రతి వీధికి మెరుగైన రహదారి సౌకర్యం కల్పిస్తే ప్రజల రాకపోకలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని పేర్కొంటున్నారు.

**తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం**

ప్రతి కుటుంబానికి స్వచ్ఛమైన తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. వేసవికాలంలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా నీటి వనరులను అభివృద్ధి చేయడంతో పాటు, పైపులైన్లను పటిష్టం చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచి భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రణాళిక రూపొందించాలని సూచిస్తున్నారు.

**పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి**

గ్రామంలో పారిశుధ్య నిర్వహణను మరింత మెరుగుపరచాల్సిన అవసరం ఉందని ప్రజలు చెబుతున్నారు. ప్రతి వీధిలో క్రమం తప్పకుండా పారిశుధ్య పనులు చేపట్టడం, చెత్తను ఎప్పటికప్పుడు తరలించడం, మురుగు కాలువలను శుభ్రం చేయడం వంటి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. పరిశుభ్రమైన వాతావరణం కోసం ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు, గ్రామాన్ని పరిశుభ్ర గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని అభిప్రాయపడుతున్నారు.



**విద్యుత్, వీధి దీపాల ఏర్పాటు**

గ్రామంలోని అన్ని వీధుల్లో తగినంత వెలుతురు ఉండేలా వీధి దీపాలను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. పనిచేయని దీపాలను వెంటనే మరమ్మతు చేయడంతో పాటు, అవసరమైన ప్రాంతాల్లో కొత్త దీపాలను ఏర్పాటు చేయాలని సూచిస్తున్నారు. రాత్రివేళ ప్రజలకు భద్రతతో కూడిన రాకపోకలు సాగేందుకు వీధి దీపాలు ఎంతో అవసరమని పేర్కొంటున్నారు.

**- వైద్య సేవలు అందుబాటులోకి రావాలి**

గ్రామ ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. తరచుగా వైద్య శిబిరాలు నిర్వహించి ప్రజల ఆరోగ్య సమస్యలను గుర్తించి అవసరమైన వైద్య సేవలు అందించాలని సూచిస్తున్నారు. వృద్ధులు, మహిళలు, చిన్నారులకు అవసరమైన వైద్య సదుపాయాలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని గ్రామస్థులు కోరుతున్నారు.

**రైతులకు అండగా అభివృద్ధి**

అష్ట గ్రామంలో వ్యవసాయంపై ఆధారపడే రైతులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందని రైతులు పేర్కొంటున్నారు. సాగునీటి వనరుల అభివృద్ధి, వ్యవసాయానికి అవసరమైన మౌలిక సదుపాయాలు, పంటల మార్కెటింగ్‌కు సహకారం వంటి అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరుతున్నారు. రైతుల ఆదాయం పెరిగేలా ప్రభుత్వం అందిస్తున్న పథకాలను అర్హులైన ప్రతి రైతుకు చేరేలా చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

**యువతకు ఉపాధి అవకాశాలు**

గ్రామంలోని యువతకు స్థానికంగానే ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించాలని గ్రామస్థులు కోరుతున్నారు. యువతలో ఉన్న ప్రతిభను గుర్తించి వారికి శిక్షణ, స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తే గ్రామ ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందని పేర్కొంటున్నారు.

**పచ్చదనం పెంపు**

గ్రామాన్ని పచ్చదనంతో నింపేందుకు విస్తృతంగా మొక్కలు నాటాలని, వాటి సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ప్రధాన రహదారులు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తే గ్రామానికి ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడుతుందని చెబుతున్నారు.

**ప్రజల భాగస్వామ్యంతోనే సమగ్ర అభివృద్ధి**

గ్రామ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కీలకమని గ్రామస్థులు పేర్కొంటున్నారు. గ్రామంలోని సమస్యలను ప్రజాప్రతినిధులు, అధికారులు ఎప్పటికప్పుడు తెలుసుకుని ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని కోరుతున్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు, పనుల పురోగతిని ప్రజలకు తెలియజేస్తూ పారదర్శకంగా కార్యక్రమాలు చేపట్టాలని సూచిస్తున్నారు. అష్ట గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు సమగ్ర కార్యాచరణ రూపొందించి, అవసరమైన నిధులను కేటాయించి అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగితే అష్ట గ్రామం భవిష్యత్తులో మరింత అభివృద్ధి సాధించే అవకాశం ఉందని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## బిఆర్ఎస్ సమరభేరి కార్యక్రమాలకు అనుమతి కోరుతూ ఎస్పీకి వినతిపత్రం అందించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

భూపాలపల్లి జిల్లా సెప్టెంబర్ 01 (విజన్ ఆంధ్ర ) కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల దగా పాలనకు నిరసనగా బీఆర్ఎస్ పార్టీ చేపట్టనున్న సమరభేరి కార్యక్రమాలకు అనుమతి ఇవ్వాలని కోరుతూ భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి జిల్లా ఎస్పీకి వినతిపత్రం అందించారు. 02వ తేదీ నుండి 8వ తేదీ వరకు భూపాలపల్లి నియోజకవర్గంలోని వివిధ మండలాలు,గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో 1000 రోజుల కాంగ్రెస్ దగా పాలనపై బీఆర్ఎస్ సమరభేరి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 6 గ్యారెంటీలు 420 హామీల అమలులో వైఫల్యాలను ప్రజలకు వివరించేందుకు ఈ కార్యక్రమాలను చేపడుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమాలు శాంతియుతంగా, ప్రజాస్వామ్య బద్ధంగా నిర్వహించేందుకు పోలీసు శాఖ అనుమతి,సహకారం అందించాలని ఎస్పీని కోరారు...

## బోడుప్పల్ లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ....

**- పెద్ద ఎత్తున పార్టీశ్రేణులు తరలి రావాలి**

**- బోడుప్పల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు,మాజీ జెడ్పీటీసీ మంద సంజీవరెడ్డి పిలుపు**



బోడుప్పల్,సెప్టెంబర్ 01(విజన్ ఆంధ్ర) : కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల విఫల పాలనకు నిరసనగా సెప్టెంబరు 1 నుంచి 8వ తేదీ వరకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న నిరసన కార్యక్రమాల్లో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని బోడుప్పల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ జెడ్పీటీసీ మంద సంజీవరెడ్డి పిలుపునిచ్చారు.నేడు ఉదయం 9 గంటలకు బోడుప్పల్ సర్కిల్ అంబేద్కర్ విగ్రహం నుంచి ఎన్టీఆర్ విగ్రహం వరకు నిర్వహించనున్న భారీ నిరసన ర్యాలీలో నాయకులు,మాజీ కార్పొరేటర్లు,డివిజన్ అధ్యక్షులు,కార్యదర్శులు,ఉద్యమకారులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ ప్లకార్డులతో నిరసన చేపట్టనున్నట్లు తెలిపారు.హామీల అమలులో కాంగ్రెస్ వైఫల్యాన్ని ప్రజల ముందు ఎండగడతామని తెలిపారు. బీఆర్ఎస్ శ్రేణులంతా ఐక్యంగా కదిలి నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని మంద సంజీవరెడ్డి కోరారు.

# దీకొండ సారంగపాణి జానపద సంగీతాన్ని పాఠ్యాంశాల్లో చేర్చాలి

**- సిని గేయ రచయిత గాయకులు తెల్లం మురళి మధు.గడిపె మల్లేష్**

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర సెప్టెంబర్ 1: రాష్ట్ర ప్రజలు అందరి హృదయాల్లో శాశ్వత స్థానం సంపాదించుకున్న అమర గాయకుడు వరంగల్ కు చెందిన స్వర్గీయ దీకొండ సారంగపాణి స్మారకార్థం 24వ వర్ధంతి సందర్భంగా సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ కు చెందిన టివి రెడియో జానపద గాయకులు దీకొండ సారంగపాణి ఏకలవ్య శిష్యులు గడిపె మల్లేశ్ ఆధ్వర్యంలో కళాకారులతో కలిసి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిని గేయ రచయిత సీనియర్ గాయకులు తెల్లం మురళి మధు మాట్లాడుతూ మధురమైన గొంతుతో జానపద సంగీతం సేవతో ప్రజలందరి హృదయాల్లో శాశ్వత స్థానం సంపాదించుకున్న అమర గాయకుడు స్వర్గీయ దీకొండ సారంగపాణి భౌతికంగా మన మధ్యలేక పోయినా ఆయన జ్ఞాపకాలు సారంగపాణి అందించిన జానపద సంగీతం పాటలు సాహిత్యం ఎప్పటికీ అజరామరమే నని తెలంగాణకు చెందిన డి.దేవవ్రత్,దీకొండ సారంగపాణి, కునమల్ల శంకర్,చుక్క సత్తయ్య, మిద్దే రాములు అందించిన జానపద సంపదను చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చి భవిష్యత్తు తరాలకు అందించేందుకుతెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేయాలని మురళి మధు విజ్ఞప్తి చేశారు. సారంగపాణి జ్ఞాపకాలు నేమరు వేసుకుంటు సారంగపాణి ఆత్మకు శాంతి చేకూరాలనే ఉద్దేశంతో హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో వివిధ వార్డులలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు,బ్రేడ్ పంపిణీ చేశారు.సారంగపాణి సంగీత ప్రపంచానికి చేసిన సేవలు మరువలేనివని ఆయన జ్ఞాపకార్థం ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జానపద సంపదను కాపాడేందుకు

నేటి యువ కళాకారులు ముందుకు రావాలని

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మరుగున పడిన జానపద కళారూపాలను కాపాడేందుకు కృషి చేస్తు నూతన కళాకారులను ప్రోత్సహించాలని గడిపె మల్లేశ్ కోరారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి డాక్టర్ కొండి సప్తరుషి, గాయకులు కళాకారులు ఎర్రమరాజు దేవరాజు, బస్వపత్రి లక్ష్మయ్య, గొల్లపల్లివినోద్,గద్దసంపత్, పిట్టల మధు, పోన్నాలఅశోక్, గొవర్ధనగిరి చంద్రమౌళి చింతల రామచంద్రం,కళా పోషకులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## మేరా రేషమ్,మేరా అభిమాన్ 2.0 కార్యక్రమం ద్వారా రైతులకు శిక్షణ

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర సెప్టెంబర్ 1 : మేరా రేషమ్,మేరా అభిమాన్ 2.0 ద్వారా మంగళవారం రోజున ఈ కార్యక్రమంలో భాగంగా సిద్దిపేట జిల్లా,హుస్నాబాద్ మండలం మీర్జాపూర్ గ్రామంలో వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించబడిందని మీర్జాపూర్ గ్రామ సర్పంచ్ వేల్పుల సంపత్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సిఎస్.బి.మరియు ఆర్ ఎస్ఆర్ఎస్ ములుగు శాస్త్రవేత్త-సి మరియు జిల్లా నోడల్ అధికారి డాక్టర్ తిరుపం రెడ్డి, సిద్దిపేట ఏడిఎస్ ఇంద్రసేన రెడ్డితో కలిసి నిర్వహించారు. సిఎస్.బి ద్వారా అభివృద్ధి చేయబడిన త్రిప్స్ మరియు తుక్ర నివారణ ఉత్పత్తుల గురించి వారు వివరించారు. అలాగే శాఖ ద్వారా అందించే రాయితీల గురించి చర్చించారు. మీర్జాపూర్ గ్రామ సర్పంచ్ సంపత్ గారు ముఖ్య అతిథిగా హాజరై, గ్రామంలో చేపట్టిన ఈ ప్రచార కార్యక్రమం పట్ల పట్టు పరిశ్రమ శాఖను అభినందించారు మరియు గ్రామంలో మల్బరీ సాగు విస్తీర్ణాన్ని పెంచుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాఘవేందర్,వ్యవసాయ అధికారి వేల్పుల పూజ,పట్టు పరిశ్రమ అధికారి ఐలయ్య, ఏఈఓ సంగీత మరియు సుమారు 50 మంది రైతులు, అధికారులు పాల్గొన్నారు.



## జాతీయస్థాయి కరాటే పోటీలలో విద్యార్థుల ప్రతిభ

గోపాల్ పేట్ సెప్టెంబర్ 1:(విజన్ ఆంధ్ర) : తేదీ 30 8 2026 రోజున కాటేదాన్ స్పోర్ట్స్ ఇండోర్ స్టేడియం రాజేంద్రనగర్ హైదరాబాదులో బ్రూస్లీ జట్కుండో ఆర్గనైజేషన్ వారు నిర్వహించిన అంతర్జాతీయ కరాటే పోటీలలో గోపాల్పేట్ విక్టరీ షోటోకాన్ కరాటే అకాడమీ కి చెందిన మాస్టర్ రాగిరి సురేందర్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన గోపాల్పేటకు చెందిన సాయి ఆర్యన్ అండర్ 12 విభాగంలో కరాటే ఫైట్ లో గోల్డ్ మెడల్ సాధించాడు .అలాగే బుద్ధారానికి చెందిన ఉమేష్ అండర్ 13 విభాగంలో కరాటే ఫైట్ లో గోల్డ్ మెడల్ సాధించాడు. పథకాలు సాధించిన విద్యార్థులను కరాటే మాస్టర్లు జయరామ్ నిఖిల్ యాదవ్, దయ్యం రాజు ,శ్యామ్, జస్వంత్ ,పవన్ యాదవ్, వాసుదేవ్, విగ్నేష్, హర్షిత్, జయకృష్ణ, ప్రణీత్ ,వెన్నెల, భవిష్య ,మరియు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులను అభినందించారని క్లబ్బు ఫౌండర్ రాగిరి సురేందర్ ఒక ప్రకటనలో తెలియజేశారు

# కురుమలు అన్ని రంగాల్లో రాణించాలి

**- సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి**

**- సర్పంచులు, ఉప సర్పంచులు, జర్నలిస్టులకు ఘన సన్మానం**

**- రంగారెడ్డి జిల్లా కురుమ సంఘం ఉపాధ్యక్షులు రాపోలు నర్సింలు, షాబాద్ మండల కురుమ సంఘం అధ్యక్షులు మద్దూరి పాండు**

షాబాద్,సెప్టెంబర్ 01(విజన్ ఆంధ్ర): కురుమలు అన్ని రంగాల్లో రాణించి సమాజ అభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషించాలని రంగారెడ్డి జిల్లా కురుమ సంఘం ఉపాధ్యక్షులు రాపోలు నర్సింలు,షాబాద్ మండల కురుమ సంఘం అధ్యక్షులు మద్దూరి పాండు అన్నారు.మంగళవారం షాబాద్ మండల కేంద్రంలోని ఏ ఎస్ గార్డెన్ లో కురుమ సంఘం ఆధ్వర్యంలో ఇటీవల ఎన్నికైన కురుమ సర్పంచులు, ఉప సర్పంచులు, జర్నలిస్టులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా కురుమ సంఘం ఉపాధ్యక్షులు రాపోలు నర్సింలు,మద్దూరి పాండు మాట్లాడుతూ...



కురుమ సమాజం ఐక్యతతో ముందుకు సాగాలని అన్నారు. ముఖ్యంగా యువత విద్య, ఉద్యోగ, రాజకీయ, వ్యాపార, సామాజిక రంగాల్లో ఉన్నత స్థాయికి ఎదిగేలా పెద్దలు ప్రోత్సహించాలని తెలిపారు. సమాజంలో ప్రతి ఒక్కరూ పరస్పరం సహకరించుకుంటూ ఐక్యంగా పనిచేసినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు.ఇటీవల ప్రజల మద్దతుతో ఎన్నికైన కురుమ సామాజిక వర్గానికి చెందిన సర్పంచులు, ఉప సర్పంచులు గ్రామాల అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని తెలిపారు.ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తూ, గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు.అదేవిధంగా సమాజంలోని సమస్యలను, ప్రజల ఇబ్బందులను వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. నిష్పక్షపాతంగా వార్తలను అందిస్తూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలుస్తున్న జర్నలిస్టులను సన్మానించడం సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా సర్పంచులు గుత్తి చెన్నయ్య,కమలమ్మ చెన్నయ్య, శివలీల శ్రీనివాస్,ఉప సర్పంచులు, జర్నలిస్టులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం షాబాద్ మండల ఉపాధ్యక్షులు బండ కృష్ణ,బిజెపి మండల అధ్యక్షులు మాణయ్య,షాబాద్ మండల ఉప సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు మాణిక్యం, బజరంగ్దళ్ అధ్యక్షులు రమేష్, సలహాదారులు బర్క సాయిలు, కురుమ సంఘం యూత్ అధ్యక్షులు మహేందర్, ఉపాధ్యక్షులు శ్రీశైలం, కుర్వ మల్లేష్,చిన్నయ్య, నర్సింలు, హరీష్,శ్రీశైలం, కురుమ సంఘం నాయకులు, ఉప సర్పంచులు, కురుమ సంఘం పెద్దలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మూర్ పట్టణంలో మున్సిపల్ కార్యాలయంలో చైర్పర్సన్ గోనెలహరి రఘు ఆకస్మికతానికి..



ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా సెప్టెంబర్ 1 ( విజన్ ఆంధ్ర): ఆర్మూర్ మున్సిపాలిటీ కార్యాలయంలో చైర్పర్సన్ గోనె లహరి రఘు ఆకస్మిక తనిఖీలు .సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించాలని ప్రజల అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని

మున్సిపల్ చైర్ పర్సన్ గోనె లహరి రఘు ఆర్మూర్ క్షేత్రస్థాయి పరిశీలన ఆర్మూర్ పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయాన్ని మున్సిపల్ చైర్మన్ సోమవారం రోజున ఆకస్మికంగా తనిఖీ చేశారు కార్యాలయంలో అధికారులు సిబ్బంది సమయానికి విధులకు హాజరవుతున్నారా లేదా అన్న అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించినట్లు తెలిపారు వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన ఫైలు ప్రజల నుంచి వచ్చిన అర్జీలు ఏ స్థాయిలో పెండింగ్లో ఉన్నాయని వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు మునిసిపాలిటీ సంబంధించిన ఆదాయ వ్యాయాల రికార్డులు పన్నులు వసూలు అభివృద్ధి పనులు పురోగతి తదితర కీలక అంశాలను ఈ సందర్భంగా ఆమె సమీక్షించారు సిబ్బందికి కీలక ఆదేశాలు అధికారులకు సిబ్బంది ఎల్లప్పుడు ప్రజల అందుబాటులో ఉండాలని ప్రజల సమస్యలు సత్వమే పరిష్కరించాలని ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు తాము కూడా ప్రజాప్రతినిధులుగా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉ ంటారని ఆమె తెలిపారు.

# ఘనంగా బీఆర్ఎస్ ఉద్యమ నాయకుడు తాల్క శత్రుఘ్న జన్మదిన వేడుకలు

బోడుప్పల్,సెప్టెంబర్01(విజన్ ఆంధ్ర) : బీఆర్ఎస్ ఉద్యమ నాయకుడు తాల్క శత్రుఘ్న జన్మదిన వేడుకలను బోడుప్పల్ సర్కిల్లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. బోడుప్పల్ నగర బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాజీ మేయర్ సామల బుచ్చిరెడ్డి,పార్టీ ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని శాలువాతో శత్రుఘ్నకు సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంద సంజీవరెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ఉద్యమంలో తాల్క శత్రుఘ్న చురుకైన పాత్ర పోషించారని,పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. ఆయనకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాటపల్లి రాంచంద్రారెడ్డి,బందారపు



శ్రీధర్ గౌడ్,కొత్త రవి గౌడ్,కాటం రాజిరెడ్డి,మీసాల గిరి,తాల్క శత్రుఘ్న,ఎల్లగొని శ్రీహరి,బొడగల్ల సదానంద్,ఆలీం,దేవరాజు,నర్సింగ్ నాయక్,కృష్ణ గౌడ్,ఉప్పలయ్య,యూత్ నాయకులు ఉప్పరి విజయ్,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

భూపాలపల్లి జిల్లా సెప్టెంబర్ 01 (విజన్ ఆంధ్ర ) రాహుల్ గాంధీపై నమోదైన అక్రమ ఎఫ్ ఐ ఆర్ ను వ్యతిరేకిస్తూ, ఉత్తరాఖండ్లోని బీజేపీ కార్యకర్తలపై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం.

హల్ద్వానీలో జరిగిన ర్యాలీ వేదిక వద్ద బీజేపీ --ఆర్ ఎస్ ఎస్ కార్యకర్తలు నిర్వహించిన అత్యంత అభ్యంతరకరమైన, కులతత్వంతో కూడిన "శుద్ధీకరణ కార్యక్రమాన్ని" తీవ్రంగా ఖండిస్తూ, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే మరియు లోక్‌సభలో ప్రతిపక్ష నాయకులు శ్రీ రాహుల్ గాంధీని తీవ్రంగా స్పందించారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయాలని డిమాండ్

అయితే, రాజ్యాంగ విలువలను అవమానించిన వారిపై చర్యలు తీసుకోవాల్సిన ఉత్తరాఖండ్ పోలీసులు, బీజేపీ రాష్ట్ర ప్రభుత్వ ఒత్తిడితో శ్రీ రాహుల్ గాంధీపై హల్ద్వానీ సిటీ కొత్వాలి పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయడం తీవ్ర ఆందోళన కలిగించే విషయం.

ఈ కులతత్వపూరిత చర్యను బీజేపీ బహిరంగంగా సమర్థించడం, ప్రతిపక్ష నాయకుడిని లక్ష్యంగా చేసుకోవడానికి ప్రభుత్వ యంత్రాంగాన్ని దుర్వినియోగం చేయడం ద్వారా, సామాజిక అన్యాయానికి పాల్పడుతున్న వారిని బీజేపీ రక్షిస్తోందని స్పష్టమవుతోంది.కుల ఆధారిత వివక్ష, దళితులపై దాడులకు వ్యతిరేకంగా మాట్లాడే ప్రతి ఒక్కరినీ అణచివేయడానికి ప్రభుత్వ యంత్రాంగాన్ని ఉపయోగించేందుకు వారు సిద్ధంగా ఉన్నారని ఇది నిరూపిస్తోంది.

ఈ వెండెట్టా రాజకీయాలను తీవ్రంగా ఖండిస్తూ, ఉత్తరాఖండ్‌లో తప్పు చేసిన బీజేపీ కార్యకర్తలపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. అని డిమాండ్ చేస్తూ ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చల్లూరి సమ్మయ్య, అజ్మీర జంపన్న,ఐ ఎన్ టీ యూ సీ నాయకులు, జోగు బుచ్చయ్య, పసునూటి రాజేందర్, తాటి అశోక్, కౌన్సిలర్లు , కురుమళ్ళ శ్రీనివాస్ పొన్నగంటి శ్రీనివాస్, బండం పద్మారెడ్డి, రాజు, చినబోయిన సునీల్, ధారావత్ శారద, ఇస్లావత్ రాజు, హైమద్ హఫీజ్, గురజాల రవన్న, నాను, బౌద్ రమేష్,గుమాస భూమయ్య, మరియు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ 420 మోసాలపై బీఆర్ఎస్ పోరుబాట

## 420 అడుగుల ఫ్లెక్సీతో నిరసన
## - '420 హామీలపై కాంగ్రెస్‌ను నిలదీస్తాం"
## - మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

బెల్లంపల్లి సెప్టెంబర్ 01 విజన్ ఆంధ్ర : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆరోపించారు.

ఆరు గ్యారెంటీలు, 420 హామీల అమలుపై ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు సెప్టెంబరు 2 నుంచి 8వ తేదీ వరకు 'కాంగ్రెస్ 420 మోసాలపై బీఆర్ఎస్ పోరుబాట' కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య తెలిపారు. బెల్లంపల్లి పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కౌన్సిలర్లు, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, వార్డుల అధ్యక్షులు ముఖ్య నాయకులతో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. మహిళలకు నెలకు రూ.2,500 సాయం, గ్యాస్ సబ్సిడీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతుబంధు పెంపు, కులం బంగారం, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, విద్యార్థులకు స్కూటీలు, ఫీజు రీయింబర్స్మెంట్, జాబ్ క్యాలెండర్ తదితర అంశాల్లో ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయలేదని ఆరోపించారు.

ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తలపై కేసులు నమోదు చేస్తున్నారని చిన్నయ్య విమర్శించారు. సోషల్ మీడియాలో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ పోస్టులు చేసినా కేసులు పెడుతున్నారని ఆరోపించారు. భూకబ్జాలు, ఇతర ప్రజా సమస్యలపై ఫిర్యాదులు చేసినా అధికార యంత్రాంగం తగిన చర్యలు తీసుకోవడం లేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులకు అధికారులు అనుకూలంగా వ్యవహరిస్తున్నారన్నది తమ ఆరోపణ మాత్రమేనని, దీనిపై ప్రభుత్వం, అధికారులు వివరణ ఇవ్వాల్సి ఉందన్నారు.

రేపు 420 అడుగుల ఫ్లెక్సీ ప్రదర్శన

సెప్టెంబరు 2న ఉదయం 10 గంటలకు బెల్లంపల్లి నియోజకవర్గ కేంద్రంలో ధర్నా నిర్వహించనున్నట్లు చిన్నయ్య తెలిపారు. అనంతరం ప్రభుత్వ హామీలను ప్రస్తావిస్తూ 'బాకీ కార్డులు' పంపిణీ, 420 అడుగుల ఫ్లెక్సీ ప్రదర్శన చేపట్టనున్నట్లు చెప్పారు.

బెల్లంపల్లి పట్టణంలోని 34 వార్డుల నుంచి కనీసం 20 మంది చొప్పున కార్యకర్తలను తరలించాలని సూచించారు. రూరల్ మండలంతో పాటు ఇతర మండలాల నాయకులు తమ పరిధిలోని గ్రామాల నుంచి కార్యకర్తలను సమీకరించాలని కోరారు.

రైతులు, మహిళలు, యువతపై ప్రత్యేక కార్యక్రమాలు

సెప్టెంబరు 3న వ్యవసాయం, నీటిపారుదల, విద్యుత్, యూరియా, రైతుబీమా తదితర అంశాలపై రైతు సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. సెప్టెంబరు 4న మహిళలు, దివ్యాంగులతో సమావేశాలు నిర్వహించి మహిళలకు ఇచ్చిన హామీలు, కేసీఆర్ కిట్, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, కులం బంగారం తదితర అంశాలపై నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వంటావార్పు కార్యక్రమం నిర్వహించనున్నట్లు చెప్పారు.

సెప్టెంబరు 5న విద్యార్థులు, యువత సమస్యలపై కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఫీజు రీయింబర్స్మెంట్, జాబ్ క్యాలెండర్, యూత్ డిక్లరేషన్ తదితర అంశాలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి మండలాల నుంచి పెద్ద సంఖ్యలో విద్యార్థులు, యువతను తరలించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

గ్రామపంచాయతీల్లోనూ నిరసనలు

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామపంచాయతీల అభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాలను ప్రస్తుత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని చిన్నయ్య ఆరోపించారు. గ్రామాల్లో సిబ్బంది నియామకం, నర్సరీల ఏర్పాటు, పారిశుద్ధ్య కార్యక్రమాలు తదితర అంశాలను ప్రస్తావిస్తూ ప్రతి గ్రామంలో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ శ్రేణులకు సూచించారు.

మండల, నియోజకవర్గ స్థాయి నాయకులంతా కలిసి ప్రజా సమస్యలపై కలెక్టర్‌కు ప్రజావాణి కార్యక్రమంలో వినతిపత్రం సమర్పించాలని తెలిపారు. గ్రామపంచాయతీల సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాల పరిస్థితిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం ఒత్తిడి తీసుకురావాలని సూచించారు.

ప్రజల పక్షాన పోరాటం: చిన్నయ్య

రాబోయే రెండేళ్లపాటు పార్టీ శ్రేణులంతా ఐక్యంగా పనిచేసి ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లాలని చిన్నయ్య పిలుపునిచ్చారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వాన్ని నిలదీయడంతో పాటు, గ్రామీణ ప్రాంతాల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతామని చెప్పారు.

ఈ కార్యక్రమాల్లో బి ఆర్ ఎస్ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# చేవెళ్లలో గళమెత్తిన విద్యార్థులు..

- హాస్టల్ కోసం ధర్నా
- వసతి గృహాల నిర్మాణంలో జాప్యంపై నిరసన
- ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట ఎస్ఎఫ్ఐ ఆందోళన

**డిమాండ్లు నెరవేర్చకుంటే నిరవధిక దీక్షలు : ఎస్ఎఫ్ఐ హెచ్చరిక**

చేవెళ్ల, సెప్టెంబర్ 01 (విజన్ ఆంధ్ర) : ఎస్సీ విద్యార్థుల వసతి గృహాల నిర్మాణంలో నెలకొన్న జాప్యాన్ని వెంటనే తొలగించి పనులు ప్రారంభించాలని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్షుడు ఎర్రవల్లి శ్రీనివాస్, కార్యదర్శి బేగరి అరుణ్‌కుమార్, చేవెళ్ల మండల కార్యదర్శి మాల చందు డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ... మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని ప్రభుత్వ తీరుపై నిరసన వ్యక్తం చేశారు. శ్రీనివాస్, అరుణ్‌కుమార్, చందు మాట్లాడుతూ... 2018లోనే ఎస్సీ బాలుర, బాలికల కళాశాల వసతి గృహాలు మంజూరైనప్పటికీ ఇప్పటివరకు నిర్మాణ పనులు ప్రారంభం కాకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏళ్లు గడుస్తున్నా ఒక్క ఇటుక కూడా పడకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆరోపించారు. ప్రస్తుతం విద్యార్థులు సరైన వసతి లేక అద్దె ఇళ్లలో ఉంటున్నారని, అక్కడ మౌలిక సదుపాయాలు, భద్రత కొరవడటంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా పేద, ఎస్సీ వర్గాలకు చెందిన విద్యార్థులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అద్దె వసతి కారణంగా చదువుకు అనుకూలమైన వాతావరణం లేక విద్యార్థుల విద్యాభ్యాసంపై ప్రభావం పడుతోందని పేర్కొన్నారు. సమస్యను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం లభించలేదని తెలిపారు. చేవెళ్ల ఎంపీ, ఎమ్మెల్యేలు విద్యార్థుల సమస్యపై స్పందించడంలో విఫలమయ్యారని విమర్శించారు. మంజూరైన వసతి గృహాల నిర్మాణాలను వెంటనే ప్రారంభించి నిర్దేశ గడువులో పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రోడ్ల దిగ్బంధాలు, భారీ నిరసనలు చేపట్టడంతో పాటు అవసరమైతే నిరవధిక నిరాహార దీక్షలకు దిగుతామని స్పష్టం చేశారు. విద్యార్థుల సమస్యలను తక్షణమే పరిష్కరించి వసతి సౌకర్యం కల్పించాలని కోరారు.

# సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి, ఓపిఎస్ విధానాన్ని అమలు చేయాలి

- పిఆర్టియు మండల అధ్యక్షుడు దేవిడ్ రెడ్డి, కార్యదర్శి బీరపోల్ల కృష్ణయ్య



షాబాద్, సెప్టెంబర్ 01 (విజన్ ఆంధ్ర) : కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సిపిఎస్) విధానాన్ని రద్దుచేసి ఓల్డ్ పెన్షన్ స్కీమ్ (ఓ పి ఎస్)విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ మంగళవారం ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్ యూనియన్ తెలంగాణ రాష్ట్రం మహాధర్నా కార్యక్రమం ఇందిరా పార్క్ హైదరాబాద్ లో విజయవంతంగా చేపట్టడం జరిగింది. ఉద్యోగుల భవిష్యత్తుకు భరోసా కల్పించే విధంగా ప్రభుత్వం కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సిపిఎస్) ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానం (ఓపిఎస్) ను పునరుద్ధరించాలనీ పీఆర్ టీయూ షాబాద్ మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు దేవిడ్ రెడ్డి, బీరపోల్ల క్రిష్ణయ్య ప్రభుత్వాన్ని కోరారు. సిపిఎస్ విధానంలో పదవీ విరమణ అనంతరం ఉద్యోగులకు లభించే పెన్షన్ మొత్తం మార్కెట్ పరిస్థితులు, పెట్టుబడుల రాబడిపై ఆధారపడి ఉండటంతో వారి భవిష్యత్తుపై అనిశ్చితి నెలకొని ఉందనీ, ఓపిఎస్ విధానంలో ఉద్యోగులకు పదవీ విరమణ అనంతరం నిర్దిష్ట పెన్షన్ లభించడం వల్ల వృద్ధాప్యంలో ఆర్థిక భద్రత ఉ ంటుందనీ, అలాగే కుటుంబ పెన్షన్, వైద్య ఖర్చులు ఇతర అవసరాలను సులభంగా నిర్వహించుకునే అవకాశం ఉంటుందనీ వారు తెలపారు. ప్రభుత్వ ఉద్యోగులు తమ సేవా కాలమంతా ప్రజలకు, ప్రభుత్వానికి అంకితభావంతో పనిచేస్తున్నారనీ అందువల్ల వారి పదవీ విరమణ జీవితానికి ఆర్థిక భద్రత, గౌరవప్రదమైన జీవనం కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని గుర్తు చేశారు. ఉద్యోగుల ఆందోళనలను పరిగణనలోకి తీసుకొని సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేసి, ఓపిఎస్ విధానాన్ని అమలు చేయడం ద్వారా ఉద్యోగుల్లో విశ్వాసం, భద్రతా భావం పెంపొందుతుందని, కాబట్టి ఉద్యోగుల భవిష్యత్తుకు భరోసా కల్పిస్తూ సిపిఎస్ ను రద్దు చేసి, ఓపిఎస్ ను అమలు చేయాలని మంగళవారం పీఆర్టీయూ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు హైదరాబాదులోని ఇందిరా పార్క్ దగ్గర మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు షాబాద్ మండలం నుండి అనేక మంది ఉపాధ్యాయులు పాల్గొని పాత పెన్షన్ విద్రోహక దినానికి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో షాబాద్ మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు దేవిడ్ రెడ్డి, బీరపోల్ల క్రిష్ణయ్య, గౌరవ అధ్యక్షులు అంజయ్య, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఎల్ నరసింహులు, రాష్ట్ర మహిళ అసోసియేట్ అధ్యక్షురాలు సుశీల, జిల్లా బాధ్యులు శ్రీనివాస్ రెడ్డి, దశరథ్ రెడ్డి, మర్పల్లి అశోక్, జైపాల్ రెడ్డి, కాజా పాషా, కే నర్సింలు, బి నర్సింలు, సంజీవ్ కుమార్, టీ జయరాజు, వెంకటరమణ గౌడ్, మండల బాధ్యులు విజయలక్ష్మి, గోవిందు, యాదయ్య, రాజేంద్రప్రసాద్, రామచంద్రయ్య, హేమ సుందర్, రవి నాయుడు, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతు సంఘం మండల నూతన కమిటీ ఎన్నిక..

- అధ్యక్ష , కార్యదర్శులుగా కందాల రమేష్, తాడూరి వీరేంకులు

మరిపెడ , విజన్ ఆంధ్ర : మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని బురహాన్ పూరం గ్రామంలో జరిగిన తెలంగాణ రైతు సంఘం ఐదో మహాసభలలో అధ్యక్ష కార్యదర్శులను ప్రకటించడం జరిగిందని( ఏ ఎల్ కె ఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి చెట్టి వెంకన్న ప్రకటించారు, ఈ కమిటీలో భాగంగా సహాయ కార్యదర్శిగా తాటికొండ అనంత చారి, నలబోలు లక్ష్మారెడ్డి, మండల ఉపాధ్యక్షులుగా అల్లి శ్రీనివాస్ రెడ్డి బోడపట్ల రాజశేఖర్, గుడిసె తీరుమల్, కమిటీ సభ్యులుగా చెన్నబోయిన వెంకన్న, జినుక రామ్మూర్తి, సీత వెంకన్న, మొగిలి యాకన్న సభ్యులుగా ఎన్నికయ్యారు అని తెలిపారు, మొత్తంగా 13 మంది సభ్యులతో కూడిన కమిటీని ఎన్నుకోవడం జరిగింది,

# సంచార, విముక్త జాతుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

- సమగ్ర సర్వేతో సామాజిక, ఆర్థిక స్థితిగతులపై నివేదిక రూపొందించాలి
- విద్య, ఉపాధి, గృహ వసతి, వైద్యం, సంప్రదాయ వృత్తికి చేయూతనివ్వాలి

దుండిగల్, సెప్టెంబరు 1 (విజన్ ఆంధ్ర) : సంచార, విముక్త జాతుల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని తెలంగాణ రాష్ట్ర సంచార బైల్ కమ్మర (ఘిసాడీ) సంఘం కోరింది. తమ సామాజిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు విద్య, ఉపాధి, వైద్యం, గృహ వసతి, సామాజిక భద్రత తదితర రంగాల్లో ప్రత్యేక సంక్షేమ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు మంగళవారం సంఘం ప్రతినిధులు మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. సంచార, విముక్త జాతుల దినోత్సవాన్ని పురస్కరించుకుని బైల్ కమ్మర (ఘిసాడీ) కుటుంబాల స్థితిగతులపై సమగ్ర సర్వే నిర్వహించాలని సంఘం ప్రతినిధులు కోరారు. ప్రతి కుటుంబానికి సంబంధించిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి పరిస్థితులను సేకరించి, వాటి ఆధారంగా ప్రత్యేక అభివృద్ధి ప్రణాళిక రూపొందించాలని సూచించారు.

గుర్తింపు పత్రాలు అందేలా చర్యలు

ప్రభుత్వ గుర్తింపు పత్రాలు లేని అర్హులైన కుటుంబాలను గుర్తించి ఆధార్, ఓటరు గుర్తింపు కార్డు, రేషన్ కార్డు, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు తదితరాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పత్రాలు లేక సంక్షేమ పథకాలకు దూరమవుతున్న కుటుంబాలకు ప్రత్యేక సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు.

విద్య, నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యం

సంఘానికి చెందిన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి, విద్యా సామగ్రి, ఉన్నత విద్యకు ప్రత్యేక సహాయం అందించాలని కోరారు. యువతకు ఐటీఐ, కంప్యూటర్, డ్రైవింగ్, ఎలక్ట్రీషియన్, వెల్డింగ్, మెకానిక్ తదితర ఉపాధి ఆధారిత



నైపుణ్య శిక్షణలు అందించి ఉద్యోగ, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు.

సంప్రదాయ వృత్తికి ఆధునిక సాంకేతికత జోడించాలి

బైల్ కమ్మర ఘిసాడీ వర్గం సంప్రదాయ కమ్మరి వృత్తిని ఆధునీకరించేందుకు ఆధునిక పనిముట్లు, యంత్రాలు, సాంకేతిక శిక్షణ, ఆర్థిక సహాయం అందించాలని సంఘం కోరింది. వారు తయారు చేసే ఇనుప వస్తువులు, ఇతర ఉత్పత్తులకు మార్కెటింగ్, బ్రాండింగ్, ఈ-కామర్స్ ద్వారా విస్తృత మార్కెట్ అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేసింది.

స్వయం ఉపాధి, గృహ వసతికి చేయూత

నిరుద్యోగ యువత, మహిళలు, చిన్న వ్యాపారాలు ప్రారంభించాలనుకునే వారికి తక్కువ వడ్డీ రుణాలు, సబ్సిడీలు, ఆర్థిక సహాయం అందించాలని కోరారు. ఇళ్లు లేని అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వ గృహ పథకాల ద్వారా ఇళ్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆరోగ్య సేవలు, ఆరోగ్య బీమా, వృద్ధాప్య పింఛన్లు తదితర సామాజిక భద్రతా పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

జిల్లా స్థాయిలో ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక

బైల్ కమ్మర ఘిసాడీ వర్గం ప్రత్యేక సామాజిక, ఆర్థిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని జిల్లా స్థాయిలో ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని సంఘం ప్రతినిధులు కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రయోజనాలు అందేలా అధికారుల పర్యవేక్షణ ఉండాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సంచార బైల్ కమ్మర (ఘిసాడీ) సంఘం అధ్యక్షుడు భీమయ్య సాలుంకే, నిర్వాహకుడు ఏకనాథ్ చవాన్, ఉ పాధ్యక్షులు రమేష్ పవార్, రామ్ సాలుంకే, ప్రధాన కార్యదర్శి శ్రీమంత్ పవార్, సంయుక్త కార్యదర్శులు సంజు సుర్వాసే, సంతోష్ సాలుంకే, కోశాధికారి గోపాల్ చవాన్, అనిల్ సుర్వాసే, మహిళా కార్యదర్శి హీరాబాయి పవార్ తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ మున్సిపల్ 17వ వార్డులో అభివృద్ధి పనులకు శ్రీకారం

## 17వ వార్డు కౌన్సిలర్ గాదెపాక రవీందర్



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర సెప్టెంబర్ 1 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డులో మురుగు కాలువ, మిషన్ భగీరథ పైప్‌లైన్ పనులను మున్సిపల్ కమిషనర్ టి మల్లికార్జున్ గౌడ్, స్థానిక 17వ వార్డు కౌన్సిలర్ గాదెపాక రవీందర్ లు మంగళవారం రోజున ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ గాదపాక రవీందర్ మాట్లాడుతూ వార్డు ప్రజల సౌకర్యార్థం అవసరమైన అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు తెలిపారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. వార్డులో ఎప్పటికప్పుడు పర్యవేక్షించి అవసరమైన అభివృద్ధి, వార్డు ప్రజలకు అందుబాటులో ఉండే విధముగా అభివృద్ధి పనులు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు ప్రజలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంపీఆర్ జన్మదిన వేడుకలు...

బోధన్, సెప్టెంబర్ 01(విజన్ ఆంధ్ర) : బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఎంపీఆర్ జన్మదినం సందర్భంగా బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో బోధన్ పట్టణంలోని శ్రీ చక్రేశ్వర శివ మందిరంలో స్వామి వారిని దర్శించుకుని మేడపాటి ప్రకాష్ రెడ్డితో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మేడపాటి చేతుల మీదుగా రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీఆర్ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకుని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రాంచందర్, జిల్లా కార్యదర్శులు శ్రీకాంత్, రాధక్క, సోషల్ మీడియా ఇంచార్జి శ్రీధర్, పట్టణ, మండలాల అధ్యక్షులు పసులోటి గోపీకిషన్, ఇంద్రకరణ్, యోగేష్, సరీన్, గంగాధర్, సుదర్శన్, మాజీ అధ్యక్షులు కొలిపాక బాలరాజు, సీనియర్ నాయకులు గుంత గంగాధర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీపీఎస్ విధానం ఉద్యోగ, ఉపాధ్యాయులకు శాపగ్రస్త దినం: గణపురం సురధీర్

చేవెళ్ల, సెప్టెంబర్ 01 (విజన్ ఆంధ్ర) : సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి గణపురం సురధీర్ డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం పిలుపు మేరకు మంగళవారం పెన్షన్ విద్రోహ దినంగా ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు తమ తమ కార్యాలయాల్లో మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో భాగంగా చేవెళ్ల మండల పరిధిలోని కమ్మెట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గణపురం సురధీర్ మాట్లాడుతూ... ఉమ్మడి రాష్ట్రంలో 2004 సెప్టెంబర్ 1 నుంచి కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం అమల్లోకి వచ్చిందని తెలిపారు. అందుకే సెప్టెంబర్ 1ను పెన్షన్ విద్రోహ దినంగా, ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆర్థిక భద్రతకు శాపగ్రస్త దినంగా పాటిస్తున్నామని చెప్పారు. సీపీఎస్ విధానం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని 1980 పెన్షన్ రూల్స్ జీవో నంబర్ 88కు విరుద్ధంగా ఉందని పేర్కొన్నారు. ఉద్యోగి మూల వేతనం, డీఏ నుంచి 10 శాతం మినహాయించడంతో పాటు ప్రభుత్వం కూడా 10 శాతం జమ చేస్తుందని వివరించారు. పదవీ విరమణ అనంతరం జమ అయిన మొత్తంలో 60 శాతం ఉద్యోగికి అందించి, మిగిలిన 40 శాతాన్ని జాతీయ పెన్షన్ పథకంలో ఉంచి, మార్కెట్ వడ్డీ ఆధారంగా పెన్షన్ చెల్లిస్తారని తెలిపారు. పాత పెన్షన్ విధానంలో ఉద్యోగి పదవీ విరమణ పొందిన రోజున ఉన్న వేతనంలో సగం మొత్తాన్ని జీవితాంతం పెన్షన్‌గా పొందే అవకాశం ఉంటుందని చెప్పారు. పెన్షనర్ మరణించిన అనంతరం వారి భాగస్వామికి కుటుంబ పెన్షన్ సదుపాయం కూడా ఉంటుందని తెలిపారు. సీపీఎస్ విధానం వల్ల ఉద్యోగులకు భవిష్యత్‌లో ఆర్థిక భరోసా లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని సురధీర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేశ్, బాపురెడ్డి, హరికుమార్, సుధాకర్‌రెడ్డి, శంకర్, విజయరాణి, ప్రవీణ, సరిత తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ రాష్ట్ర కార్యాలయ ముట్టడి యత్నం హేయం

**గోటూరి జయశంకర్ గౌడ్**

**- దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి**



చేవెళ్ల, సెప్టెంబర్ 01 (విజన్ ఆంధ్ర): నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయాన్ని యూత్ కాంగ్రెస్ ముట్టడించేందుకు ప్రయత్నించడం, కార్యాలయ గేటుకు నల్లరంగు పూయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని చేవెళ్ల బీజేపీ సీనియర్ నాయకుడు గోటూరి జయశంకర్ గౌడ్ అన్నారు. మంగళవారం చేవెళ్ల లోఆయాన 'విజన్ ఆంధ్ర'తో మాట్లాడుతూ... ఈ దాడి అప్రజాస్వామిక చర్య అని, రాజకీయ ప్రత్యర్థులను విధానపరంగా ఎదుర్కోలేక ఇలాంటి చర్యలకు పాల్పడటం కాంగ్రెస్ అసహనానికి నిదర్శనమని అన్నారు. బీజేపీ ఎదుగుదలను చూసి కాంగ్రెస్ నాయకులు ఓర్వలేకే ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కార్యాలయ గేటుకు నల్లరంగు పూయడం, నిరసన పేరుతో ఉద్రిక్తతకు దారితీసే చర్యలకు పాల్పడటం పిరికిపంద చర్యలని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో నిరసనలు తెలిపే హక్కు ఉన్నప్పటికీ, రాజకీయ పార్టీ కార్యాలయాన్ని లక్ష్యంగా చేసుకోవడం సమర్థనీయం కాదన్నారు. రాజకీయ విభేదాలను చర్చలు, విధానాల ద్వారా పరిష్కరించుకోవాలే తప్ప దాడులు, విధ్వంసాలకు దిగడం సరికాదని హితవు పలికారు. బీజేపీకి పెరుగుతున్న ప్రజాదరణను చూసి కాంగ్రెస్ నాయకులు భయపడుతున్నారని, ఇలాంటి బెదిరింపులకు బీజేపీ నాయకులు, కార్యకర్తలు భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపులకు తావులేకుండా వ్యవహరించాలని, రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడాలని ఆయన కోరారు. దాడికి యత్నించిన వారిని గుర్తించి వెంటనే కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జయశంకర్ గౌడ్ కోరారు.

# పెద్దమ్మ తల్లి గుడికి విరాళం అందజేసిన అలీలుద్దీన్

వెల్దండ సెప్టెంబర్ 01 (విజన్ ఆంధ్ర) : మండల పరిధిలోని బర్కత్ పల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పెద్దమ్మ గుడికి విరాళంగా 11000/- వేల రూపాయలు చెర్కూర్ బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మహమ్మద్ అలీలుద్దీన్ పెద్దమ్మ గుడి చైర్మన్ వంగూరి పర్వతాలు కి మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరసింహ ,బొజ్జయ్య, అల్లాజి గౌడుగు జంగయ్య , వంగూరి కరుణాకర్ ,వంగూరి తిరుపతయ్య శేఖర్ ఏదన్న తదితరులు పాల్గొన్నారు .

# మోదీ విధానాలకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం ఉధృతం

**ఢిల్లీలో 'బద్లావ్ జరూరీ' సభ విజయవంతం**

**వామపక్ష శక్తుల ఐక్యతతో ప్రత్యామ్నాయ రాజకీయాల కోసం పోరాటం**

**మేడ్చల్ జిల్లా నుంచి భారీగా సీపీఐ శ్రేణుల హాజరు**

న్యూఢిల్లీ/మేడ్చల్--మల్కాజిగిరి, సెప్టెంబరు 1: (విజన్ ఆంధ్ర) : కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ, దేశంలో రాజకీయ మార్పు అవసరాన్ని చాటిచెప్పేందుకు ఢిల్లీలో నిర్వహించిన 'బద్లావ్ జరూరీ' బహిరంగ సభ విజయవంతమైందని సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ తెలిపారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి సీపీఐ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరాగా.. మేడ్చల్ జిల్లా నుంచి కూడా పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు సభకు హాజరయ్యారు. సభలో సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ విధానాల కారణంగా దేశ ప్రజలు అధిక ధరలు, నిరుద్యోగం తదితర సమస్యలను



ఎదుర్కొంటున్నారని విమర్శించారు. అదానీ, పెట్టుబడిదారీ వర్గాలకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని, ప్రజా సమస్యలను పక్కనపెట్టి ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తోందని ఆరోపించారు. ప్రజలు ఎదుర్కొంటున్న అసలు సమస్యలపై దృష్టి సారించకుండా మతపరమైన అంశాల చుట్టూ ప్రచారం చేయడం ద్వారా ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నాలు ఇకపై ఫలించవని డి.రాజా పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం స్వచ్ఛందంగా ఉద్యమాల్లో పాల్గొంటున్నారని తెలిపారు.

ప్రజా ఉద్యమాలను విస్తృతం చేయాలి

కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలను మరింత విస్తృతం చేయాలని సీపీఐ శ్రేణులకు డి.రాజా పిలుపునిచ్చారు. మోదీ ప్రభుత్వ విధానాలను ఎదుర్కొనేందుకు వామపక్ష శక్తులు ఐక్యంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో ప్రత్యామ్నాయ రాజకీయ విధానాల కోసం ప్రజలను సమీకరించి, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహించాలని సూచించారు.

మేడ్చల్ జిల్లా నేతల భాగస్వామ్యం

'బద్లావ్ జరూరీ' సభలో సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, మండల సహాయ కార్యదర్శులు హరినాథ్‌రావు, రాములు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, ప్రజానాట్యమండలి అధ్యక్షుడు ప్రవీణ్, బాబు, యువజన సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ప్రవీణ్, కీర్తి, పార్టీ నాయకులు మల్లేష్, శ్రీనివాస్, జంబూ, కమలమ్మ, నీలమ్మ, ఈశ్వర్ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.



## మాదకద్రవ్యాల నియంత్రణకు 2టౌన్ పోలీసుల తనిఖీలు

బెల్లంపల్లి, సెప్టెంబరు 01 విజన్ ఆంధ్ర : మాదకద్రవ్యాల రవాణా, వినియోగాన్ని అరికట్టేందుకు బెల్లంపల్లి 2 టౌన్ పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. మంగళవారం 2 టౌన్ ఎస్ఐ సీహెచ్ తిరుపతి ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది, నార్కోటిక్ డాగ్ టీమ్‌తో కలిసి క్యాటిల్స్, రైల్వే స్టేషన్ ప్రాంతాల్లో సోదాలు చేపట్టారు. రైల్వే స్టేషన్, బస్‌స్టాప్, దుకాణాలు, హోటళ్లు, పాన్ షాపులు, సినిమా థియేటర్లతో పాటు అనుమానం ఉన్న ప్రాంతాల్లో నార్కోటిక్ డాగ్ టీమ్ సహాయంతో తనిఖీలు నిర్వహించారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, నిల్వ, వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, వాటి వల్ల కలిగే అనర్థాలపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. మాదకద్రవ్యాల విక్రయాలు, వినియోగానికి సంబంధించిన సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని ఎస్ఐ సీహెచ్ తిరుపతి, సూచించారు....

## సెప్టెంబర్ 1 - పెన్షన్ విద్రోహ దినం

### తెలంగాణ ఉద్యోగ సంఘాల జేఏసీ పిలుపు

అయిజ: విజన్ ఆంధ్ర పత్రిక సెప్టెంబర్ 01 : జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండల వ్యవసాయ శాఖ ఉద్యోగులు తెలంగాణ ఉద్యోగ సంఘాల జేఏసీ పిలుపు మేరకు మధ్యాహ్న సమయం లో నల్ల బ్యాడ్జీలు ధరించి సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ, సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి, ఉద్యోగులను తిరిగి ఓ పి ఎస్ (పాత పెన్షన్ విధానం)లోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు.
పెన్షన్ ఉద్యోగుల హక్కు, సిపిఎస్ రద్దు చేయాలి, ఓ పి ఎస్ పునరుద్ధరించాలి అంటూ నినాదాలు పలికారు.
ఈ కార్యక్రమంలో ఐజ మండల వ్యవసాయ అధికారి జనార్ధన్, జోగులాంబ గద్వాల జిల్లా ఏఈవోల సంఘం జిల్లా అధ్యక్షుడు ఏఈఓ లోకరాజు, యువరాజు ఏఈఓ వివిధ గ్రామాల ఏఈవోలు పాల్గొన్నారు.

# 22-ఏ జాబితా నుంచి భూముల తొలగింపునకు వినతి

### మంత్రి పొంగులేటిని కలిసిన కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి

### భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 1 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో 22-ఏ నిషేధిత జాబితాలో ఉన్న భూములను జాబితా నుంచి తొలగించి, భూ యజమానులకు ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరించాలని కోరుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని మంగళవారం కలిశారు. ఈ మేరకు మంత్రికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని 22-ఏ నిషేధిత జాబితాలో ఉన్న కొన్ని భూములకు సంబంధించిన సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. నిషేధిత జాబితాలో భూములు ఉండటంతో వాటి యజమానులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. నిబంధనల ప్రకారం అర్హత కలిగిన భూములను 22-ఏ జాబితా నుంచి తొలగించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రంపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు కొలన్ హన్మంత్‌రెడ్డి తెలిపారు. సంబంధిత అంశాన్ని పరిశీలించి, నిబంధనల మేరకు వీలైనంత త్వరగా సమస్య పరిష్కారానికి చర్యలు



తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ప్రజలకు సంబంధించిన భూ సమస్యల పరిష్కారానికి మంత్రి సానుకూలంగా స్పందించడంపై కొలన్ హన్మంత్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కే.ఎం. గౌరీష్, మహాదేవపురం డివిజన్ అధ్యక్షుడు సిద్దనోళ్ల సంజీవరెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులలోని సృజనాత్మకతను వెలికి తీయాలి

### - కొల్లాపూర్ మండల విద్యాధికారి ఇమ్మాన్యుయేల్

కొల్లాపూర్ సెప్టెంబర్ 1: (విజన్ ఆంధ్ర) : కథ, కవిత, పాట, గేయం, వచన కవిత్వం వంటి అంశాలలో పాఠశాల స్థాయిలోని పిల్లలకు కార్యశాలలు నిర్వహించి శిక్షణ ఇవ్వడం భవిష్యత్తులో వారి ఉన్నతికి ఎంతో తోడ్పడుతుందని కొల్లాపూర్ మండల విద్యాధికారి ఇమ్మాన్యుయేల్ అన్నారు.కొల్లాపూర్ పట్టణంలోని రాణి ఇందిరాదేవి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో.. తెలంగాణ సారస్వత పరిషత్- శాంతా వసంతా ట్రస్టు ఆధ్వర్యంలో ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం నిర్వహించిన సృజనాత్మక సాహిత్య కార్యశాలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.
చిన్నతనం నుండే పిల్లలలో పుస్తకాల పట్ల మక్కువ ఏర్పరచడం, పుస్తక పఠనాన్ని దినచర్యలో భాగం చేసుకోవడం వలన మంచి పౌరులుగా తయారు కావడానికి ఆస్కారం ఉంటుందన్నారు. తెలంగాణ సారస్వత పరిషత్ సర్వ సభ్య మండలి సభ్యులు, కార్యశాల సమన్వయకర్త వేదార్థం మధుసూదన శర్మ మాట్లాడుతూ, నీతి కథల ద్వారా పిల్లలను అధ్యయనం పట్ల ఆసక్తిని పెంపొందించవచ్చు అన్నారు. ప్రతిరోజు చదివే అలవాటు చేయడం ద్వారా రచనా వ్యాసంగం సులభతరమవుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు గొప్ప నైపుణ్యం ఉంటుందని వారికి సరైన అవకాశాలు కల్పించి సానబెట్టడం ద్వారా ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దవచ్చు అన్నారు.
ఈ కార్యశాలలో కథ, కవిత అనే అంశంపై శిక్షణను ఇచ్చిన ప్రముఖ బాల సాహితీవేత్తలు డా.బైరోజు శ్యాం సుందర్,డా.తూర్పింటి నరేష్ కుమార్ లు మాట్లాడుతూ, కవిత రాయాలన్నా, కథ రాయాలన్నా హృదయం సున్నితమై ఉండాలని, కళ్ళ ముందు జరిగే సంఘటనలకు స్పందించే హృదయం ఉంటేనే కలం అక్షరాల రూపంలో సమాజంలోకి పయనిస్తుందన్నారు. తమ చుట్టూ ఉన్న సమాజాన్ని ఉన్నది ఉన్నట్లుగా అర్థం చేసుకుంటూనే దానిని మార్చడానికి ప్రయత్నం చేయడానికి కథ, కవిత్వం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. పాఠశాల స్థాయిలోనే విద్యార్థులు రచనలు చేయడం అలవాటు చేసుకోవాలని వారు అన్నారు.
ఈ కార్యక్రమంలో పట్టణంలోని వివిధ పాఠశాలల నుండి వచ్చిన ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం కార్యశాలలో పాల్గొన్న విద్యార్థులకు రచనా కళ పుస్తకాలు, ప్రశంసా పత్రాలు అందజేశారు.ఉత్తమ రచనలు చేసిన పది మంది విద్యార్థులకు క్లాస్ మెట్ క్లబ్ వారు నగదు ప్రోత్సాహకాలు అందించారు.

# బోధన్ లో నేడు బీఆర్ఎస్ పార్టీ ధర్నా...

### వెయ్యి రోజుల కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలపై నిరసన...

### మాజీ ఎమ్మెల్సీ కవిత బోధన్ నుండి పోటీ చేస్తే స్వాగతిస్తాం...

### గెలుపు ఓటములు నిర్ణయించేది నియోజకవర్గ ప్రజలే..

### మాజీ ఎమ్మెల్యే షకీల్ ఆమెర్..

బోధన్, సెప్టెంబర్01 (విజన్ ఆంధ్ర) : వెయ్యి రోజుల కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై బీఆర్ఎస్ పార్టీ సెప్టెంబర్ 2నుండి 8వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ ఆమెర్ పేర్కొన్నారు. మంగళవారం బోధన్ పట్టణంలోని ఆయన నివాసంలో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఎన్నికలలో హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు నెరవేర్చడంలో విఫలమైందని మండిపడ్డారు. బోధన్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చేసిన అభివృద్ధి శూన్యమని మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి పనులనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభిస్తుందన్నారు. రాష్ట్రంలో అవినీతి తాండవిస్తుందన్నారు. ఓట్లేసి గెలిపించిన ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులను నిలదీయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై



కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కూడా నిరుత్సాహంగా ఉన్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయాంలో కుల మతాలకు, పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులు చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. త్వరలో అధికారంలోకి రాబోయేది బీఆర్ఎస్ పార్టీనేనని పేర్కొన్నారు. దేశంలో కేసీఆర్ లాంటి మహోన్నత వ్యక్తి ఎవరు లేరని కొనియాడారు. మాజీ ఎమ్మెల్సీ కవిత బోధన్ నుండి పోటీ చేస్తే స్వాగతిస్తామన్నారు. గెలుపు ఓటములు నిర్ణయించేది నియోజకవర్గం ప్రజలేనని పేర్కొన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగట్టడం ప్రక్కన పెట్టి బీఆర్ఎస్ పార్టీ ని, సీనియర్ నాయకులను వేములను కవిత విమర్శించడం భాధాకరమన్నారు. తాను ఎప్పుడు బీఆర్ఎస్ పార్టీకి కట్టుబడి ఉన్నానని స్పష్టం చేశారు. అనంతరం చేపట్టే నిరసన కార్యక్రమాల వివరాలు వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీ అమలు చేయకపోవడం పట్ల నిరసన వ్యక్తం చేస్తూ సెప్టెంబర్ 2న బుధవారం నియోజకవర్గం వ్యాప్తంగా భాకీ కార్డులు పంపిణీ చేసి బోధన్ పట్టణంలో ధర్నా చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. 3న నవీపేట్ మండల కేంద్రంలో, 4న వృద్ధులు, వికలాంగుల సమస్యలపై రెంజల్ మండలం సాటాపూర్ చౌరస్తాలో, 5న విద్యార్థుల సమస్యల పరిష్కారానికై బోధన్ పట్టణంలో ర్యాలీ, 6న నియోజకవర్గంలోని ఆయా గ్రామాలలో నిరసన కార్యక్రమాలు, 7న మహిళలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని వేలాది మంది మహిళలతో ఆచన్ పల్లి నుండి ఆర్డీఓ కార్యాలయం వరకు భారీ ర్యాలీ చేపట్టి ఆర్డీఓ కు వినతిపత్రం అందజేయనున్నట్లు తెలిపారు. 8న పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిరసన కార్యక్రమాలు చేపట్టి అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇవ్వనున్నట్లు వెల్లడించారు. వారం రోజుల పాటు చేపట్టే నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని నియోజకవర్గ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గంగారెడ్డి, పట్టణ, మండలాల అధ్యక్షులు రవీందర్ యాదవ్, సంజీవ్, నర్సన్న, శ్రీరామ్, నర్సింగ్ రావు, భూమారెడ్డి, కౌన్సిలర్లు ముషీర్ బాబా, అశోక్ రెడ్డి, మోబీన్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొబ్బరికాయకు కరువు...

## భక్తికి భారంగా మారిన ధరలు!

### – రానున్న రోజుల్లో మరింత పెంపు తప్పదా?

యాదగిరిగుట్ట / హైదరాబాద్, సెప్టెంబర్ 01: రాష్ట్రంలో వర్షాలు లేకపోవడం, కొబ్బరి సాగు దిగుబడి తీవ్రంగా పడిపోవడంతో తెలుగు రాష్ట్రాల్లో కొబ్బరికాయ ధరలు చుక్కలనంటుతున్నాయి. హిందూ సాంప్రదాయంలో ఏ శుభకార్యమైనా, ఏ పూజ అయినా కొబ్బరికాయ సమర్పణ లేకుండా పూర్తి కాదు. అలాంటి పవిత్రమైన కాయ ఇప్పుడు సామాన్య భక్తుడికి అందని ద్రాక్షగా మారింది. కొబ్బరి సాగుకు ప్రసిద్ధి చెందిన కోస్తాంధ్ర, కేరళ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో గత రెండు సీజన్లుగా వర్షాభావ పరిస్థితులు, తీవ్ర ఎండలు, తెగుళ్ల దాడితో చెట్లు గెలలు వేయడం లేదు. దీంతో దిగుబడి 40 నుండి 50 శాతం తగ్గిపోయిందని వ్యవసాయ నిపుణులు చెబుతున్నారు.

మార్కెట్లో ప్రస్తుత ధరల పరిస్థితి:

- హోల్‌సేల్ మార్కెట్లో: పెద్ద కొబ్బరికాయ రూ. 30 నుంచి రూ. 38 వరకు, చిన్న టెంకాయ రూ. 28 నుంచి రూ. 32 వరకు పలుకుతోంది.
- కిరాణా, రిటైల్ షాపుల్లో: సాధారణంగా చిన్న కాయ రూ. 35 నుంచి రూ. 40, పెద్ద నాణ్యమైన టెంకాయ రూ. 50 వరకు విక్రయిస్తున్నారు.
- సూపర్ మార్కెట్లలో (ఙ-మీఖీ, ఘ్ఖు ఙ్ఖుటీ, జీఅశీ మీఖీ, =వ-శ్రీఖుఅఏవ మీఖీ): ఆఫర్లలో కూడా రూ. 45 నుంచి రూ. 50 కి తగ్గడం లేదు.
- ఆలయాల పరిసరాల్లో: భక్తుల అవసరాన్ని ఆసరాగా చేసుకుని ఒక కాయను రూ. 50 నుంచి రూ. 55 వరకు విక్రయిస్తున్నారు. యాదగిరిగుట్ట వంటి ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో భక్తులపై అదనపు భారం పడుతోంది.

వ్యాపారులకు కూడా గిట్టుబాటు కావడం లేదు:

కొబ్బరికాయను చెట్టు నుంచి కోసి, పీచు తీసి నాణ్యంగా చేసి, లారీల్లో రవాణా చేయడానికి అయ్యే ఖర్చులు విపరీతంగా పెరిగాయి. డీజిల్ ధరలు, కూలీ ఖర్చులు, రవాణా ఖర్చులతో కలిపితే హోల్‌సేల్ లోనే రూ. 38 పడితే తాము ఎంతకు అమ్మాలని చిన్న వ్యాపారులు వాపోతున్నారు. ఇదే వ్యాపారాన్ని నమ్ముకుని జీవిస్తున్న వేలాది కుటుంబాలకు ఇది గడ్డుకాలంగా మారింది.

కొబ్బరి బోండాం కూడా భారమే:

ఎండలకు, అనారోగ్యంతో ఉన్నవారికి వైద్యులు తాగమని సూచించే కొబ్బరి బోండాం ధర మరింత మండిపోతోంది. ప్రస్తుతం మార్కెట్లో ఒక బోండాం రూ. 50 నుంచి రూ. 80 వరకు అమ్ముతున్నారు.

రానున్న రోజుల్లో ధరలు మరింత పెరిగే అవకాశం:

వీటి ధరలు రానున్న రోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉందని కొబ్బరి సాగు వ్యవసాయ నిపుణులు హెచ్చరిస్తున్నారు. కొత్త పంట వచ్చే వరకు అంటే మరో 3-4 నెలల వరకు కొరత ఇలాగే కొనసాగుతుందని, రాబోయే వినాయక చవితి, దసరా, దీపావళి పండుగల నాటికి ఒక కొబ్బరికాయ ధర రూ. 70 నుంచి రూ. 90 దాటినా ఆశ్చర్యం లేదని వారు అంచనా వేస్తున్నారు.

రోజురోజుకు దిగుబడి రాకపోవడం, రేట్లు అమాంతం పెరగడంతో భక్తులు కొనలేని పరిస్థితి వస్తోందని, ప్రభుత్వం వెంటనే కొబ్బరి రైతులను ఆదుకుని, దిగుమతులపై దృష్టి పెట్టకపోతే అటు పూజారులకు, ఇటు అమ్మకందారులకు ఇబ్బందులు తప్పవని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఎమ్మార్పీఎస్ అధ్యక్షునిగ కర్రె గణేష్ మాదిగ

చిన్న శంకరంపేట్ మండల (విజన్ ఆంధ్ర ) సెప్టెంబర్ 01: కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల నూతన మండల కమిటీ ఎన్నిక మండల అధ్యక్షులు కర్రె గణేష్ మాదిగ ప్రధాన కార్యదర్శి డప్పు బాబు మాదిగ అధికార ప్రతినిధి కర్రె కుమార్ మాదిగ ఉపాధ్యక్షులు మన్నె ఉషయ్య కార్యదర్శి గైనికాడి దశరథం మహాజన సోషలిస్ట్ పార్టీ మండల అధ్యక్షులు ముత్తిగల జనార్ధన్ అధికార ప్రతినిధి పెద్దింటి రాములు మాదిగ విద్యార్థి ఫెడరేషన్ మండల అధ్యక్షులు జి శ్రీకాంత్ సోషల్ మీడియా మండల అధ్యక్షులు ఎస్ శంకర్ వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు రెడ్డి గోపాల్ వీరిని నూతనంగా ఏకగ్రీవంగా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి సీనియర్ నాయకులు హుస్సేన్ వల్ల మురళి మాదిగ ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది కార్యక్రమానికి ముఖ్య అతిధి మెదక్ జిల్లా ఇన్చార్జ్ బుంజూరు విజయ్ మాదిగ బొజ్జ సైదులు మాదిగ మాజీ జిల్లా అధ్యక్షులు చెట్లపల్లి యాదగిరి మాదిగ మాజీ జిల్లా అధికార ప్రతినిధి ఎన్నెల్లి సుధాకర్ మాదిగ మాదిగ మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు పల్లెపాటి మాధవి ఢిల్లీ పుష్ప వికలాంగుల హక్కుల పోరాట జిల్లా అధ్యక్షులు మాజీ బాచుపల్లి పండు వికలాంగుల హక్కుల పోరాట సమితి మాజీ మహిళ అధ్యక్షురాలు సరూప ముదిరాజ్ ఆయా గ్రామాల ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా ఇంచార్జ్ విజయ్ మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల గ్రామం మండల జిల్లా రాష్ట్ర జాతీయస్థాయి కమిటీలన్నీ ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ అన్నగారు రద్దు చేయడం జరిగింది సీనియర్ నాయకత్వాన్ని మహాజన సోషలిస్టు పార్టీ చేర్చాలి విద్యార్థి యువతను ఎమ్మార్పీఎస్ లో కీలక పదవులు ఇవ్వాలని అన్న గారి ఆదేశాల మేరకు ఈరోజు మండల సమావేశం నిర్వహించి ఎన్నుకోవడం జరిగింది వారన్నారు



# అభివృద్ధి పనులను వేగవంతం చేసి పకడ్బందీగా చేపట్టాలి

## – జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

బెల్లంపల్లి సెప్టెంబర్ 1 విజన్ ఆంధ్ర :ప్రభుత్వ పాఠశాలలలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం బెల్లంపల్లి మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ తో కలిసి సందర్శించి భోజనశాల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో పాఠశాలలో చేపట్టిన భోజనశాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. బెల్లంపల్లి మండల కేంద్రంలో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

మండలంలోని చాకేపల్లి గ్రామంలో మండల తహసిల్దార్ కృష్ణ, సర్వే అధికారులు తో కలిసి రీ సర్వే ప్రక్రియను ప్రారంభించారు. ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారం కోసం భూభారతి చట్టంను తీసుకువచ్చి రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందని , భూ సమస్యల శాశ్వత పరిష్కారంలో భాగంగా రీ-సర్వే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 11 నాన్ కడస్టల్ గ్రామాలు, 70 కడస్టల్ గ్రామాలు మొత్తంగా 81 గ్రామాలు రీ -సర్వేకు ఎంపిక కావడం జరిగిందని, తెలంగాణ సర్వే ఒ బౌండరీ చట్టం ప్రకారం రీ -సర్వే నిర్వహించడం జరుగుతుందని, చట్టం గురించి అవగాహన కలిగి ఉండి, క్షేత్రస్థాయిలో అమలు చేయాలని తెలిపారు. గ్రామసభల ద్వారా పట్టదారులకు సమాచారం అందించాలని, మొదట గ్రామసభ



నిర్వహించి ప్రజలకు సమాచారం అందించి గ్రామ సరిహద్దును నిర్ణయించాలని, గ్రామ కంఠం, ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు, అటవీ సంబంధిత భూములను సాధారణ సర్వేయర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్, జి.పి.ఓ.ల ఆధ్వర్యంలో గుర్తించాలని తెలిపారు. తదుపరి సర్వే బృందంతో పాటు రెవెన్యూ బృందాలు ఏర్పాటు చేసి సర్వే నిర్వహించడం, సర్వే సమయంలో ఖచ్చితంగా ఫీల్డ్ రిజిస్టర్ నిర్వహించాలని, సంబంధిత జిపిఓలు అందుబాటులో ఉండి వివరాలను రికార్డు చేయడం ద్వారా క్లెయిమ్స్, అభ్యంతరాల పరిష్కరణ సులభతరం అవుతుందని తెలిపారు. ప్రతి బృందం లక్ష్యానికి అనుగుణంగా కార్యాచరణ రూపొందించుకొని సర్వే పనులను పూర్తి చేయాలని తెలిపారు. గ్రామాల హద్దుల నిర్ధారణకు సంబంధించిన సమాచారం సర్పంచ్ లు, రైతులకు అందించాలని, రీ-సర్వే ప్రక్రియలో ప్రజల సహకారం తీసుకుని పారదర్శకంగా పనులను పూర్తి చేయాలని తెలిపారు.

రీ-సర్వేకు సంబంధించి నిర్ణీత ప్రొఫార్మాలో ఫారాలు అందుబాటులో ఉన్నాయని, నిబంధనల ప్రకారం సక్రమంగా పూర్తి చేసి రికార్డులను సిద్ధం చేయాలని సూచించారు. జి.పి.ఓ.లు భూములకు సంబంధించిన రెవెన్యూ రికార్డులను సక్రమంగా సిద్ధం చేసి, రీ-సర్వేకు అవసరమైన సమాచారాన్ని అందుబాటులో ఉంచాలని తెలిపారు.

అనంతరం తాండూర్ మండలం మధునాపూర్ గ్రామ శివారులో వరి సాగు చేస్తున్న రైతులతో బెల్లంపల్లి సబ్ కలెక్టర్, మండల తహసిల్దార్ జ్యోత్స్నతో కలిసి మాట్లాడారు. ఎల్ నినో ప్రభావంతో లోటు వర్షపాతం నమోదు అయ్యే అవకాశం ఉందని, వ్యవసాయ, వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా రైతులకు అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. రైతులు మాట్లాడుతూ తమ పొలాలకు సమీపంలో చెరువు ఉందని, అందువల్లనే వరి సాగు చేస్తున్నామని తెలిపారు. మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో నోటీసుల ప్రక్రియ నిర్వహణ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా నో మ్యాపింగ్, అనమలిస్ జాబితాలో నోటీసులు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని, నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రక్రియను వేగవంతం చేసి భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. సాదా బైనమా, భూభారతి, రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి రికార్డులతో సరిచూసి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. భూ వివాదాల పరిష్కారం కోసం చేపట్టిన రీ సర్వే ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. భూముల రిజిస్ట్రేషన్ సమయంలో తహసిల్దార్ కార్యాలయాలలో సీలింగ్ డిక్లరేషన్‌ను పరిశీలించి, నిబంధనల ప్రకారం రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేపట్టాలని సూచించారు. భూభారతి దరఖాస్తులలో భూమి విస్తీర్ణానికి సంబంధించిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, రికార్డులతో సరిపోల్చి చర్యలు చేపట్టాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో చెట్టును ఢీ కొట్టిన డీసీఎం..

## – డ్రైవర్ పై కేసు నమోదు

చేవెళ్ల, సెప్టెంబర్ 01 (విజన్ ఆంధ్ర): మద్యం సేవించి డీసీఎం వాహనం నడుపుతూ చెట్టును ఢీకొట్టిన ఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని పామెన గేట్ సమీపంలో ఓ డీసీఎం వాహనం డ్రైవర్ నిర్లక్ష్యంగా నడిపి చెట్టును ఢీకొట్టినట్లు సమాచారం రావడంతో పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అక్కడ ఏపీ 28 టీబీ 8444 నంబర్ గల డీసీఎం చెట్టును ఢీకొని ఉండగా, డ్రైవర్ వాహనం పక్కనే ఉన్నాడు. పోలీసులు డ్రైవర్ ను విచారించగా అతని పేరు రాజేష్ గా, చేవెళ్లలోని వాసవి రెడ్మిక్స్??? సమీపంలో నివాసముంటున్నట్లు వెల్లడించాడు. డ్రైవర్ మద్యం సేవించి వాహనం నడిపినట్లు అనుమానం రావడంతో వాహనాన్ని రోడ్డు పక్కకు తరలించి ట్రాఫిక్ ను క్లియర్ చేశారు. అనంతరం రాజేష్‌ను చేవెళ్ల పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లి డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్ష నిర్వహించగా మద్యం సేవించినట్లు నిర్ధారణ అయ్యింది. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# డ్రై రన్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

- పనులను వేగవంతం చేయాలి
- నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పటేల్

కొల్లాపూర్ సెప్టెంబర్ 1:(విజన్ ఆంధ్ర): అంజనగిరి రిజర్వాయర్‌లో నిర్మిస్తున్న మిషన్ భగీరథ ప్రత్యామ్నాయ పంప్‌హౌస్ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గం నార్లాపూర్ గ్రామ శివారులోని అంజనగిరి రిజర్వాయర్‌లో నిర్మిస్తున్న మిషన్ భగీరథ ప్రత్యామ్నాయ పంప్‌హౌస్ పనులను మంగళవారం జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, రెవెన్యూ అదనపు కలెక్టర్ చెన్నయ్య, కొల్లాపూర్ ఆర్డీవో బన్సీలాల్‌తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

పంప్‌హౌస్ నిర్మాణం, పంపుల ఏర్పాటు, విద్యుత్ సరఫరా, మోటార్లు, నీటిని ఎత్తిపోసే వ్యవస్థ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు.అంజనగిరి రిజర్వాయర్ నుంచి మిషన్ భగీరథ పంప్‌హౌస్ ద్వారా నీటిని ఎత్తిపోసేందుకు మొత్తం ఆరు పంపులను ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఇందులో నాలుగు పంపుల పనులు తుది దశకు చేరుకున్నాయని, ఈ నెల 7వ తేదీన డ్రై రన్ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. డ్రై రన్ విజయవంతమైన అనంతరం నీటిపారుదల శాఖ అధికారులు నీటిని విడుదల చేసిన వెంటనే వెట్ రన్ నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.ఒక్కో పంపు 1.7 మెగావాట్ల సామర్థ్యంతో పనిచేస్తూ 9,000 క్యూబిక్ మీటర్ల నీటిని ఎత్తిపోసే విధంగా ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ మాట్లాడుతూ, పంప్‌హౌస్ నిర్మాణ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. డ్రై రన్‌కు ముందే అన్ని సాంకేతిక, విద్యుత్ పనులను పూర్తిస్థాయిలో తనిఖీ చేసి ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని సూచించారు. డ్రై రన్ అనంతరం వెట్ రన్‌కు అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేసి పంప్‌హౌస్‌ను సిద్ధంగా ఉంచాలని తెలిపారు.మిషన్ భగీరథ ద్వారా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాల్లోని 3,912 గ్రామాలకు తాగునీరు అందించే లక్ష్యానికి అనుగుణంగా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రజలకు నిరంతరంగా, సురక్షితమైన తాగునీరు అందేలా పనుల్లో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని స్పష్టం చేశారు. సాంకేతిక సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించి పనుల్లో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.జిల్లా కలెక్టర్ వెంట మిషన్ భగీరథ ఈఎన్‌సీ కృపాకర్ రెడ్డి, సీఈ లలిత, ఎస్ఈ జగన్‌మోహన్ రెడ్డి, ఈఈ సుధాకర్ సింగ్, నీటిపారుదల శాఖ ఈఈ అమర్ సింగ్, ఏఈలు, సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు తదితరులు ఉన్నారు.

# పెద్ద శంకరంపేటలో కట్టె మిషన్ ఇష్టారాజ్యం..!

పెద్ద శంకరంపేట్, సెప్టెంబర్ 1: విజన్ ఆంధ్ర: పెద్ద శంకరంపేట్ పట్టణ పరిధిలో ఓ కట్టె మిషన్ నిర్వహణ తీరుపై తీవ్ర చర్చ జరుగుతోంది. కట్టె మిషన్ పరిసరాల్లో భారీగా కలపను నిల్వ ఉంచి కార్యకలాపాలు కొనసాగిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి. నిబంధనలకు అనుగుణంగా కట్టె మిషన్ నిర్వహిస్తున్నారా? కలప నిల్వలు, రవాణాకు సంబంధించిన పత్రాలు సక్రమంగా ఉన్నాయా? అనే ప్రశ్నలు ఇప్పుడు తెరపైకి వస్తున్నాయి.

అధికారులంటే లెక్కలేదా..?

స్థానికుల కథనం ప్రకారం.. కట్టె మిషన్ యజమాని అధికారులపై ధీమాగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. “నన్నెవరూ ఏమీ చేయలేరు.. నా వెనుక బడా నాయకుడు ఉన్నాడు” అంటూ ఆయన చెప్పుకుంటున్నారని స్థానికంగా ప్రచారం జరుగుతోంది. ఈ ప్రచారంలో వాస్తవమెంత? రాజకీయ అండదండలు ఉన్నాయా? అన్నది అధికారుల విచారణలో తేలాల్సి ఉంది.

భారీగా కలప నిల్వలు.. ఎక్కడి నుంచి?

కట్టె మిషన్ వద్ద పెద్ద మొత్తంలో కలప దుంగలు, కట్టెలు నిల్వ ఉంచిన దృశ్యాలు కనిపిస్తున్నాయి. ఇంత భారీగా కలపను ఎక్కడి నుంచి తీసుకువచ్చారు? వాటి కొనుగోలు, రవాణాకు సంబంధించిన ధ్రువపత్రాలు ఉన్నాయా? కలప రవాణా నిబంధనలు పాటిస్తున్నారా? అన్న అంశాలపై సంబంధిత శాఖలు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

కేవలం కట్టె మిషన్ అనుమతులు ఉన్నాయా లేదా అన్నదే కాకుండా.. నిల్వ చేస్తున్న కలపకు చట్టబద్ధమైన ఆధారాలు ఉన్నాయా? రవాణా సమయంలో అవసరమైన అనుమతులు తీసుకున్నారా? మిషన్ నిర్వహణలో పర్యావరణ, అగ్నిమాపక, స్థానిక సంస్థల నిబంధనలు పాటిస్తున్నారా? అన్న కోణాల్లోనూ అధికారులు పరిశీలించాల్సిన అవసరం ఉంది.

చర్యలు ఎందుకు కనిపించడం లేదు?

స్థానికంగా ఇలాంటి ఆరోపణలు వినిపిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు ఇప్పటివరకు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించారా? నిర్వహించి ఉంటే ఏం గుర్తించారు? నిబంధనలకు విరుద్ధంగా ఏమైనా ఉంటే ఎలాంటి చర్యలు తీసుకున్నారు? అనే ప్రశ్నలకు సమాధానాలు లేవని స్థానికులు అంటున్నారు.

అధికారులు కేవలం ఫిర్యాదులు వచ్చిన తర్వాత స్పందించడం కాకుండా.. పట్టణ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నట్లు అనుమానం ఉన్న కట్టె మిషన్లను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు.

రాజకీయ అండ ఉందా..? విచారణతోనే తేలాలి

కట్టె మిషన్ యజమాని వెనుక బడా రాజకీయ నాయకుడి అండ ఉందన్న ప్రచారం ప్రస్తుతం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. అయితే ఇది నిర్ధారిత విషయం కాదని, కేవలం స్థానికంగా వినిపిస్తున్న ఆరోపణ మాత్రమేనని స్పష్టత అవసరం. సంబంధిత అధికారులు స్వతంత్రంగా విచారణ చేపట్టి వాస్తవాలను వెల్లడిస్తేనే ఈ ప్రచారానికి తెరపడనుంది.

కలప నిల్వలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

అనుమతులు, కలప రవాణా పత్రాలు, నిల్వల వివరాలు, కట్టె మిషన్ నిర్వహణకు సంబంధించిన అనుమతులను అధికారులు సమగ్రంగా పరిశీలించాలని స్థానికులు కోరుతున్నారు. నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే సంబంధిత వ్యక్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెన్షన్ విద్రోహ దినం పాటించిన టిజిఇజెఏసి

మంచిర్యాల టౌన్ సెప్టెంబర్ 1 (విజన్ ఆంధ్ర) పెన్షన్ విద్రోహ దినం ను పురస్కరించుకొని తెలంగాణ ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక మరియు పెన్షనర్ల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్ సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస్ రావు మరియు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు టీజీఇజెఏసి మంచిర్యాల జిల్లా చైర్మన్ గడియారం శ్రీహరి ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లు అసోసియేషన్లు మరియు ఆఫీస్ సబార్డినేట్ నుంచి జిల్లా స్థాయి అధికారి వరకు ప్రతి ఒక్క ఉద్యోగి ఆధ్వర్యం లో ఐడిఓసి వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టి కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన తెలిపి సిపిఎస్ ను తొలగించి పాత పెన్షన్ విధానం ఓపిఎస్ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు వినతి పత్రం ఇచ్చారు ఈ పెన్షన్ విద్రోహ దినం మహాధర్నా లో టిజిఇజేఏసీ మంచిర్యాల జిల్లా చైర్మన్ గడియారం శ్రీహరి మాట్లాడుతూ సెప్టెంబర్ 1 2004 నుంచి నియామకం అయిన ఉద్యోగ, ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిన సిపిఎస్ విధానం వలన ఉద్యోగ ఉపాధ్యాయుల కుటుంబాలు రోడ్డున పడి చిన్న బిన్నం అవుతున్నాయని ఈ సిపిఎస్ విధానం వలన ఉద్యోగ ఉపాధ్యాయుల ఆర్థిక ప్రయోజనాలు దెబ్బతిని సిపిఎస్ ఉద్యోగుల భవిష్యత్తు అంధకారంలో పడుతుందని కావున ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ సిపిఎస్ విధానం తొలగించి పాత ఓపిఎస్ ను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు మరియు ప్రభుత్వ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం సంఘాలన్నీ ఐక్యంగా కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు ప్రధానంగా 2వ పిఆర్సి ని 51% అమలు చేయాలనీ ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న 6 విడతల డిఏ లను వెంటనే విడుదల చేసి ఉద్యోగులు, పెన్షనర్లకు సంబంధించిన ఎన్ఈహెచ్ ఎస్ ను సమర్థవంతంగా అమలు చేయాలని పెండింగ్ లో ఉన్న 12 వేల కోట్ల రూపాయల అన్ని ఒకేసారి బిల్లులను క్లియర్ చేయాలని లేదా ప్రతి నెల రూ.2,000 కోట్లను 6 నెలల లోపు విడుదల చేసి, ఉద్యోగుల బకాయిలను త్వరితగతిన చెల్లించి మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఆయన సందర్భంగా ఉద్యోగులకు 17% హెచ్ఆర్ఏ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహా ధర్నా లో అందరు ఆమోదయోగ్యం తో ఏకగ్రీవ ఆమోదం తెలుపుతూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించారు:

మన న్యాయమైన డిమాండ్లు ఉద్యోగుల ఆర్థిక, సామాజిక మరియు సేవా ప్రయోజనాలకు సంబంధించిన సమస్యలను తెలంగాణ ప్రభుత్వము తక్షణమే స్పందించి , వెంటనే చర్చలకు పిలిచి ఉద్యోగ, ఉపాధ్యాయ , కార్మిక మరియు పెన్షనర్ల సమస్యలు తక్షణ పరిష్కారం చూపాలని టిజిఇజేఏసీ మంచిర్యాల జిల్లా చైర్మన్ గడియారం శ్రీహరి తెలిపారు.ఈ పెన్షన్ విద్రోహ దినం మహాధర్నాలో సెక్రటరీ జనరల్ వనజా రెడ్డి, అదనపు సెక్రటరీ జనరల్ కె. శంకర్ డిప్యూటీ సెక్రటరీ జనరల్, బొద్దు శ్రావణ్ కుమార్ వా.సుధాకర్ ఎ స్ చైర్మన్లు బి.మోహన్, జి. రాజవేణు, ఆళ్ల రాజేందర్ రెడ్డి(టీఎస్ సిపిఎస్ యూనియన్), పి.నరేందర్, ఓ.కృష్ణ,మరియు టీజీవో,టీఎన్జీఓ, నాయకులు, వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు మరియు కార్మిక సంఘాల ప్రతినిధులు నాయకులు మరియు జిల్లా లోని అన్ని శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

## పోషకాహారంతోనే ఆరోగ్యవంతమైన సమాజం

### చిన్నారుల్లో చిన్ననాటి నుంచే సమతుల్య ఆహారపు అలవాట్లు పెంపొందించాలి: లయన్ అన్నెం కోటిరెడ్డి



దుండిగల్, సెప్టెంబర్ 1 (విజన్ ఆంధ్ర): దేశ భవిష్యత్తు ఆరోగ్యవంతమైన చిన్నారులు, యువత చేతుల్లోనే ఉందని ప్రముఖ పర్యావరణవేత్త లయన్ అన్నెం కోటిరెడ్డి అన్నారు. జాతీయ పోషకాహార వారోత్సవాల ప్రారంభం సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చిన్నారుల శారీరక, మానసిక వికాసానికి పోషకాహారం కీలకమన్నారు. మారుతున్న జీవనశైలిలో ఫాస్ట్‌ఫుడ్, జంక్‌ఫుడ్ వినియోగం పెరగడం ఆందోళనకరమన్నారు. తల్లిదండ్రులు చిరుధాన్యాలు, పప్పుధాన్యాలు, ఆకుకూరలు, తాజా కూరగాయలు, పండ్లు, పాలు, గుడ్లు వంటి పోషక విలువలున్న ఆహారాన్ని పిల్లలకు అందించడంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. రక్తహీనత, పోషకాహార లోపం నివారణకు ప్రభుత్వం అమలు చేస్తున్న పోషణ కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోటిరెడ్డి కోరారు.

# ఎస్సీ సబ్‌ప్లాన్ అమలుపై సమీక్షా సమావేశం

### పాల్గొన్న ఆలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ విజయుడు

గద్వాల : విజన్ ఆంధ్ర పత్రిక సెప్టెంబర్ 1 : జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు ఎస్సీ సబ్‌ప్లాన్ అమలు తీరుపై కలెక్టర్ అధ్యక్షతన ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ విజయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

అన్ని శాఖలకు చెందిన అధికారులు సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయా శాఖలకు కేటాయించిన ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు ఎంతమేరకు అమలయ్యాయి, ఇప్పటివరకు ఎంత మొత్తంలో ఖర్చు చేశారు, ఇంకా ఎంత నిధులు మిగిలి ఉన్నాయనే అంశాలపై అధికారులు సమగ్రంగా సమీక్షించారు.

ఎస్సీ సంక్షేమం కోసం ప్రభుత్వం కేటాయించిన నిధులను పూర్తిస్థాయిలో వినియోగించాలని కలెక్టర్, ఆలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ విజయుడు అధికారులను ఆదేశించారు. ప్రతి శాఖకు నిర్దేశించిన బడ్జెట్, లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసి, అర్హులైన ఎస్సీ లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ విజయుడు సూచించారు.

# వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనను ప్రజాక్షేత్రంలో ఎండగడతాం

### - వారం రోజుల పాటు నిరసన కార్యక్రమాలు
### - మీడియా సమావేశంలో బీఆర్ఎస్ నాయకుల వెల్లడి

చౌటకూర్ సెప్టెంబర్ 01 (విజన్ ఆంధ్ర):- వెయ్యి రోజుల కాంగ్రెస్ వైఫల్యాల పాలనను ప్రజాక్షేత్రంలో ఎండగట్టేందుకు వారం రోజుల పాటు నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు బీఆర్ఎస్ మండల నాయకులు తెలిపారు. మండల కేంద్రమైన చౌటకూర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చౌకంపల్లి శివకుమార్, ఎంపీపీ మాజీ ఉపాధ్యక్షుడు గాజుల వీరేందర్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులవుతున్నా ఏ ఒక్క హామీని సక్రమంగా అమలు చేయలేదని వారు ఆరోపించారు. కేసీఆర్ కంటే మెరుగైన పాలన అందిస్తామని నమ్మించి, రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని విమర్శించారు. రైతులు, మహిళలు, విద్యార్థులు, కార్మికులు ఇలా అన్ని వర్గాలను మోసం చేస్తూ... కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు మాత్రం సొంత ఆస్తులు కూడబెట్టుకుంటున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ పెద్ద ఎత్తున నిరసనలు చేపడతామని నేతలు స్పష్టం చేశారు. ఇచ్చిన 420 హామీలను విస్మరించినందుకు నిరసనగా భారీ ర్యాలీలు నిర్వహించి ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతామన్నారు. అలాగే మండల కేంద్రాల్లో ప్రజావాణి ద్వారా దరఖాస్తులు అందజేసి, పెండింగ్ సమస్యలు, హామీల అమలుపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని తెలిపారు. నిరుద్యోగులను సైతం మోసం చేసిన ఈ ప్రభుత్వ తీరును ఎక్కడికక్కడ ఎండగడతామన్నారు.

ఈ నిరసన కార్యక్రమాల్లో పార్టీ శ్రేణులు, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ప్రభోళ్ల వెంకట్రాంరెడ్డి, మిరియాల రాములు, కాశాగారి ఇమ్మయ్య, తుంగ అనంతయ్య, బుచ్చిరెడ్డి, వీరారెడ్డి, మల్లేశం, మామయ్య, మోహన్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సబ్ జైలును సందర్శించిన కోర్టు సెక్రెటరీ నిహారిక

నాగర్ కర్నూల్ జిల్లా (విజన్ ఆంధ్ర) సెప్టెంబర్ 01 మంగళవారం రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నాగర్ కర్నూల్ సెక్రెటరీ నిహారిక తేదీ 01-09-2026 నాడు నాగర్ కర్నూల్ పట్టణంలోని సబ్ జైలు ను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఖైదీలతో మాట్లాడుతూ... వారికి కల్పిస్తున్న వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎవరైనా న్యాయవాదిని పెట్టుకునే స్తోమత లేని వారికి మా సంస్థ తరపున ప్రభుత్వ న్యాయవాదిని ఉచితంగా నియమిస్తాం అని అన్నారు. ఈ సందర్భంగా వంటశాలను, ఆహార పదార్థాలను అదేవిధంగా వంట సరుకులను పరిశీలించడం జరిగింది. ఆహార పదార్థాలను రుచి చూడడం జరిగింది. ఖైదీలకు మెనూ ప్రకారం ఆహారాన్ని అందిస్తున్నారా లేదా అని వారిని అడిగి తెలుసుకున్నారు. తదనంతరం జైలు పరిసరాలను పరిశీలించి, జైలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీరామ్ ఆర్య, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ పవన శేష సాయి, భవాని బాయి, జైలు సిబ్బంది పాల్గొన్నారు.




# పోతుగల్‌లో గ్రామ సభ..

### - ఫీల్డ్ ఆఫీసర్‌పై సర్పంచ్ ఆగ్రహం
### - గ్రామ సమస్యలపై సమీక్ష

షాబాద్, సెప్టెంబర్ 01(విజన్ ఆంధ్ర) : షాబాద్ మండలంలోని పోతుగల్ గ్రామంలో గ్రామ సర్పంచ్ పామేన నర్సింలు ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు సమస్యలపై సాంకేతిక నిపుణులు శివ కుమార్ తో కలిసి సమీక్ష నిర్వహించారు. తాగునీరు, పారిశుధ్యం, రోడ్లు, డ్రైనేజీ తదితర సమస్యలను గ్రామస్థులు సభ దృష్టికి తీసుకువచ్చారు. గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, ప్రజలకు అందుతున్న సేవలపై చర్చించారు. ఈ సందర్భంగా ఫీల్డ్ ఆఫీసర్ చంద్రయ్య పని తీరుపై గ్రామ సర్పంచ్ పామేన నర్సింలు సీరియస్ అయ్యారు. గ్రామ సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించకుండా బాధ్యతగా విధులు నిర్వహించాలని సూచించారు.

గ్రామ అభివృద్ధికి సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై సర్పంచ్, వార్డు సభ్యులు చర్చించారు. గ్రామ సభలో పలువురు వార్డు సభ్యులు, మాజీ సర్పంచ్ రవిందర్ నాయక్ పాల్గొని తమ పరిధిలోని సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. గ్రామ ప్రజల సమస్యలకు ప్రాధాన్యతనిస్తూ వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని సర్పంచ్ తెలిపారు.

# సెప్టెంబరు 17ను అధికారికంగా నిర్వహిస్తాం

### ఓటు బ్యాంకు రాజకీయాలతోనే విమోచన దినోత్సవాన్ని విస్మరిస్తున్నారు
### బీజేపీ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు
### రామచంద్రరావు ర్యాలీని విజయవంతం చేయాలి

హనుమకొండ జిల్లా పరకాల సెప్టెంబర్ 1 విజన్ ఆంధ్ర : కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఓటు బ్యాంకు రాజకీయాలతో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించకుండా విస్మరిస్తున్నాయని బీజేపీ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు విమర్శించారు.

బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే సెప్టెంబరు 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా అధికారికంగా నిర్వహిస్తామని స్పష్టం చేశారు.

మంగళవారం పరకాలలోని బీజేపీ కార్యాలయంలో బీజేపీ పరకాల పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్‌ని ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మార్తినేని ధర్మారావులి మాట్లాడారు.

సెప్టెంబరు 2న బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు కాజీపేట నుంచి ర్యాలీగా పరకాలకు చేరుకుని, తెలంగాణ విమోచన పోరాటంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు నివాళులర్పించనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి అమరవీరుల కుటుంబ సభ్యులు, ప్రజలు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



హైదరాబాద్ సంస్థానాన్ని భారత యూనియన్‌లో విలీనం చేయాలని సాగిన పోరాటంలో పరకాల ప్రాంతానికి చెందిన పలువురు ప్రాణత్యాగం చేశారని ధర్మారావు పేర్కొన్నారు. 1947 సెప్టెంబరు 2న పరకాలలో జాతీయ జెండా ఎగురవేసేందుకు వివిధ గ్రామాల నుంచి ప్రజలు తరలిరాగా, రజాకార్లు జరిపిన కాల్పులు, లాఠీచార్జిలో పలువురు ప్రాణాలు కోల్పోయారని గుర్తుచేశారు. అనంతరం 1948 సెప్టెంబరు 17న తెలంగాణ ప్రాంతం రజాకార్ల పాలన నుంచి విముక్తి పొందిందని తెలిపారు.

అమరవీరుల జ్ఞాపకార్థం పరకాల నడిబొడ్డున నిర్మించిన అమరధామం నాటి పోరాట చరిత్రకు సాక్ష్యంగా నిలుస్తోందన్నారు. రజాకార్ల దౌర్జన్యాలను ప్రతిబింబించే శిల్పాలు నాటి ఘటనలను నేటి తరానికి గుర్తుచేస్తున్నాయని తెలిపారు.

లిడాక్టర్ పగడాల కాళీ ప్రసాద్‌రావులి మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతున్నాయని ఆరోపించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు

లిరావు పద్మలి మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే సెప్టెంబరు 17ను అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవంగా నిర్వహిస్తామని తెలిపారు.

ఈ విలేకరుల సమావేశంలో ఆర్పీ జయంత్‌లాల్ దేవునూరి మేఘనాథ్, పరకాల కౌన్సిలర్ కుక్కల విజయ్‌కుమార్, బెజ్జంకి పూర్ణచారి, కచం గురుప్రసాద్, గుజ్జ సత్యనారాయణ,,మాజీ వైస్ చైర్మన్ చందుపట్ల రాజేందర్‌రెడ్డి, పరకాల పట్టణ ప్రధాన కార్యదర్శులు సంగా పురుషోత్తం, పాలకుర్తి తిరుపతి, ఉపాధ్యక్షులు మిడిదొడ్డి నరేష్, దీజీవీ జిల్లా అధ్యక్షుడు పున్నం వేణు,దంచనాల కిరణ్, జిల్లా నాయకులు దగ్గు విజేందర్‌రావు, మార్తా రాజభద్రయ్య, కోలనుపాక భద్రయ్య, బాసాని సాంబరాజు, ఓబీసీ అధ్యక్షుడు పైండ్ల రంజిత్, మెంతుల సురేష్, చెందు తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ చేయూత కమిటీ క్వింటల్ బియ్యం సాయం

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) సెప్టెంబర్ 02: కూకట్ పల్లి జోన్ ఆల్విన్ కాలనీ సర్కిల్ వెంకటేశ్వర నగర్ డివిజన్ రిక్షా పిల్లర్స్ కాలనీ నివాసితులు పోతరాజు ప్రభాకర్ , అదే విధంగా గదెపాక అబ్రహం ల దశదినకర్మ సందర్భంగా బతుకమ్మ చేయుత కమిటీ సభ్యులు తమ వంతు సాయంగా వారి కుటుంబాలకు చెరో క్వింటల్ బియ్యాన్ని అందిస్తూ అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో బతుకమ్మ కమిటీ సభ్యులు అల్వాల శ్రీనివాస్, పాలడుగు జగదీష్, ఏర్పుల శ్రీనివాస్, చిప్పలపల్లి బాబురావు, ఏనుత్తుల సుధాకర్, చెరుకు సత్యనారాయణ, దొరపల్లి శంకర్,దేశపాక సుధాకర్ జోగుకిరణ్, కూరెళ్ళ కృష్ణ, బంధుగుల మధు, చెరుకు సతీష్, చింత శివ సాగర్, పడిశాల చందు మరియు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలోనే అభివృద్ధి, సంక్షేమం..

**- ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద రావు, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**

చిత్తూరు, ఆగస్టు 01 (విజన్ ఆంధ్ర) : కూటమి ప్రభుత్వంలోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ల ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పేర్కొన్నారు. మంగళ వారం చిత్తూరు నియోజకవర్గం, గుడిపాల మండలం, చీలాపల్లి గ్రామంలో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద్ రావు,, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ .. స్థానిక నాయకులతో కలిసి లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను పంపిణీ చేశారు. లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి పింఛను సొమ్మును అందించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కూటమి ప్రభుత్వం వృద్ధులు, ఒంటరి మహిళలకు రూ. నాలుగు వేలు పింఛను అందిస్తోందని, వారి నిత్య అవసరాలకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అనంతరం గ్రామంలో రూ. 7లక్షలతో నిర్మించిన అంగన్వాడీ కేంద్రం భవనాన్ని ఎంపీ, ఎమ్మెల్యే ప్రారంభించారు. చిన్నారులను జాగ్రత్తగా చూసుకోవాలని, పౌష్టికాహారం అందించి బాధ్యతగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ గోళ్ల హరి, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ త్యాగరాజన్, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, మండల పార్టీ అధ్యక్షుడు సుబ్బా నాయుడు, కూటమి నాయకులు సీకే లావణ్య, కుమారి, ధన సింగ్, బాలసుబ్రమణ్యం యాదవ్, ప్రతాప్ నాయుడు, రాజేష్ కుమార్ రెడ్డి, బాలాజీ నాయుడు, దీపశ్రీ అనిల్, సుమతి, పీటర్, హేమాద్రినాయుడు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# గత పాలకుల భూ అక్రమాలకు చెక్.. ప్రజల హక్కుల పరిరక్షణే కాంగ్రెస్ లక్ష్యం: గాదె శివ

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) సెప్టెంబర్ 02: గత ప్రభుత్వ హయాంలో జరిగిన భూ అక్రమాలకు ముగింపు పలికి, భూ రికార్డుల్లో పారదర్శకత తీసుకురావడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కూకట్‌పల్లి కాంగ్రెస్ యువ నాయకుడు, వసంతనగర్ డివిజన్ నేత గాదె శివ అన్నారు. ధరణి వ్యవస్థలో చోటుచేసుకున్న లోపాలను సరిదిద్దుతూ, భూభారతి ద్వారా నిజమైన భూ హక్కుదారులకు న్యాయం చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు.గత ప్రభుత్వ హయాంలో ఫారెస్ట్, అసైన్డ్, ప్రభుత్వ భూములను నిబంధనలకు విరుద్ధంగా ధరణి రికార్డుల్లో నమోదు చేసి, రైతుబంధు వంటి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను కూడా అక్రమంగా పొందారని ఆయన ఆరోపించారు. దళితులకు మూడు ఎకరాల భూమి, రైతు రుణమాఫీ వంటి హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని విమర్శించారు. ప్రజల భూమి ప్రజల హక్కు అనే నినాదంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని గాదె శివ పేర్కొన్నారు. ఆక్రమణలకు గురైన ప్రభుత్వ భూములను హైడ్రా ద్వారా తిరిగి స్వాధీనం చేసుకుని ప్రజా అవసరాలకు వినియోగించే చర్యలు చేపడుతోందని తెలిపారు. ధరణి స్థానంలో భూభారతి ద్వారా భూ రికార్డులను సమగ్రంగా ప్రక్షాళన చేసి, అర్హులైన భూ యజమానులకు చట్టబద్ధమైన హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం నారాయణపురం గ్రామ రైతుల సమస్యను కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరించడం రైతు పక్షపాత ప్రభుత్వానికి నిదర్శనమని ఆయన అన్నారు. గతంలో ఫారెస్ట్ జాబితాలో నమోదై ఇబ్బందులు ఎదుర్కొన్న 780 మంది రైతులకు 1,337 ఎకరాలకు సంబంధించిన పట్టాదార్ పాస్ పుస్తకాలను ప్రభుత్వం అందజేసిందని గుర్తుచేశారు. భవిష్యత్తులో క్యూఆర్ కోడ్‌తో కూడిన పట్టా పుస్తకాలను అందించేలా భూ సర్వే చేపడుతున్నట్లు ప్రభుత్వం ప్రకటించిందని చెప్పారు. వసంతనగర్ 22-ఏ భూముల సమస్యకు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపుతుందని గాదె శివ ధీమా వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ విధానాల వల్లే ఈ సమస్య తలెత్తిందని విమర్శించిన ఆయన, టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్ సమక్షంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వసంతనగర్ భూముల సమస్యను పరిష్కరిస్తామని ప్రజలకు స్పష్టమైన హామీ ఇచ్చారని గుర్తు చేశారు.

ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతు రుణమాఫీని అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని గాదె శివ పేర్కొన్నారు. అక్రమాలకు అడ్డుకట్ట వేసి, నిజమైన హక్కుదారులకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ ప్రభుత్వం తన పోరాటాన్ని కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. వసంతనగర్ ప్రజలంతా కాంగ్రెస్ ఇన్‌ఛార్జి బండి రమేష్ నాయకత్వాన్ని బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## తెలంగాణ ప్రభుత్వం తక్షణమే 14,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలి

హనుమకొండ జిల్లాపరకాల విజన్ ఆంధ్ర : తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులకు సంబంధించిన దాదాపు ?14,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ధర్మ సమాజ్ పార్టీ ఋూా పరకాల మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం మండల వీ=ా గారి కార్యాలయంలో వినతిపత్రం (రిప్రజెంటేషన్) అందజేయడం జరిగింది.

ఈ సందర్భంగా బొచ్చు నాగరాజు మాట్లాడుతూ...

రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 30 లక్షల మంది విద్యార్థులకు సంబంధించిన 14,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉండటం శోచనీయమన్నారు. ప్రభుత్వం సకాలంలో ఫీజులు చెల్లించకపోవడంతో ముఖ్యంగా బడుగు, బలహీన వర్గాలైన బీసీ, ఎస్సీ, ఎస్టీ మరియు నిరుపేద విద్యార్థులు కళాశాలల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజులు చెల్లించలేక విద్యార్థుల చదువులు అర్ధాంతరంగా ఆగిపోతున్నాయని, మనస్తాపంతో కొందరు విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడే దుస్థితి ఏర్పడిందని, దీని ప్రభావం రాష్ట్రంలోని దాదాపు ఒక కోటి కుటుంబాలపై పడుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ నాయకులు మండల కోఆర్డినేటర్ బొచ్చు నాగరాజు , పొనగంటి శ్రీకాంత్, నాగేంద్ర బాలు తాదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మరాజ్యం ప్రగతిపథంలో వెయ్యి రోజులు విజయవంతంగా పూర్తి చేసుకుంది

**- పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) సెప్టెంబర్ 02: ప్రగతి పథంలో వెయ్యి అడుగులు తెలంగాణలో ప్రజాప్రభుత్వం ఏర్పడి వెయ్యి రోజులు పూర్తవుతున్న శుభవేళ రాష్ట్రంలో ఒక కీలక మైలురాయి ఆవిష్కృతమైంది – పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. తెలంగాణలో కాంగ్రెస్ సర్కారు వెయ్యి రోజుల సుపరిపాలనను పూర్తి చేసుకుంటున్న సందర్భంగా గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో మాట్లాడుతున్న పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం పాలనతో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేసుకుంటున్న వెయ్యి రోజులు కేవలం పాలనా ఒక మైలురాయి మాత్రమే కాదు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలు, సంక్షేమ కార్యక్రమాల విస్తరణ, రైతులు, మహిళలు, యువత, బడుగు బలహీన వర్గాల పేదలపై ప్రత్యేక దృష్టితో పాటు మౌలిక వసతులు,పెట్టుబడులు, పారిశ్రామికాభివృద్ధికి ప్రాధాన్యతిచ్చిన కాలంగా వెయ్యి రోజుల పాలనను చూడవచ్చు అని అన్నారు. 2023 డిసెంబర్ 7న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాపాలన, సంక్షేమం, వ్యవసాయం, ఉపాధి, మహిళా సాధికారత, విద్య, వైద్యం, అభివృద్ధి, మౌలిక వసతులు, పారిశ్రామికాభివృద్ధి రంగాలకు ప్రాధాన్యతిస్తూ 'తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్యంగా రాష్ట్రం దూసుకుపోతోంది. ఇచ్చిన హామీలు అమలుచేస్తూ సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమతూకంగా ముందుకు తీసుకెళ్తుంది అన్నారు. ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు, అమలుచేస్తున్న పథకాలతో ప్రజలు పూర్తి సంతృప్తిగా ఉన్నారని స్పష్టమవుతోందని, రాష్ట్రం ఏర్పడేనాటికి మిగులు బడ్జెట్గా ఉన్న తెలంగాణ తొమ్మిదిన్నరేండ్ల బీఆర్ఎస్ పాలనలో అప్పుల మయంగా మారి ఆర్థికంగా పలు సవాళ్లు ఎదురవుతున్నా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికే ప్రాధాన్యతిచ్చింది అన్నారు. మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యతిస్తూ మహా లక్ష్మి పథకంలో భాగంగా సోనియా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా 2023 డిసెంబర్ 9వ తేదీన మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించి 30 నెలల్లో ప్రభుత్వం రూ.11 వేల కోట్ల మేర ఖర్చు చేయడంతో స్త్రీలకు ప్రత్యక్ష ఆర్థిక ప్రయోజనం కలిగింది. అంతేకాక, మహిళా స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వం రూ.27 వేల కోట్ల సున్నా వడ్డీ రుణాలు అందించింది. మహిళా సంఘాల ఆధ్వర్యంలో బస్సులు, పెట్రోల్ బంకులు, సోలార్ విద్యుత్ ప్రాజెక్టులు ఏర్పాటు చేయించడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను కేవలం సంక్షేమ పథకాల లబ్ధిదారులుగా కాకుండా ఆర్థిక కార్యకలాపాల్లో భాగస్వాములుగా తీర్చిదిద్దింది. 70 వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు నిరుపేద కుటుంబాలకు సొంత ఇల్లు కల్పించాలనే లక్ష ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద 4.5 లక్షల కుటుంబాలకు ఇళ్లు మంజూరు చేసింది. పేద, మధ్యతరగతి కుటుంబాలపై ఆర్థికభారాన్ని తగ్గించేందుకు గృహజ్యోతి కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించడంతోపాటు రూ.500కే ఎల్పీజీ సిలిండర్ పంపిణీ చేస్తోంది అన్నారు. దీర్ఘకాలంగా రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్న పేదల ఆశలను నెర వేర్చే దిశగా ప్రభుత్వం 16.32 లక్షల కొత్త కార్డులు జారీ చేయడంతో రాష్ట్రంలో 1.06 కోట్ల ఆహార భద్రత కార్డుల ద్వారా 3.43 కోట్ల మందికి ప్రయోజనం చేకూ రుతోంది.పేదల ఆహార భద్రతను మరింత బలోపేతం చేసే చర్యల్లో భాగంగా దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో ఉచితంగా సన్నబియ్యం అందించే కార్యక్రమాన్ని చేపట్టడం చారిత్రాత్మకం అని అన్నారు. ప్రత్యేక రాష్ట్రంలో తమ ఆకాంక్షలు నెరవేరుతాయని ఆశించి భంగపడ్డ తెలంగాణ యువతలో విశ్వాసం కలిగిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం70 వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు చేసిందన్నారు. విద్యార్థుల పోషకాహారంపై దృష్టి పెడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లో అల్పాహారం ప్రారంభించింది. రాష్ట్రంలో 100 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టి ప్రభుత్వం విద్యా వ్యవస్థ బలోపేతానికి నడుం బిగించింది. భారీ పెట్టుబడులు, పరిశ్రమలు, ఉపాధి అవకాశాల రంగాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్ తో ముందుకుసాగుతూ 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చి దిద్దడం లక్ష్యంగా పెట్టుకుంది. గ్లోబల్ ఇన్వెస్టర్లను ఆక ర్షించడంతోపాటు తెలంగాణను ప్రపంచ స్థాయి పారి శ్రామిక, సాంకేతిక కేంద్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది. కేంద్రం వివక్ష ధోరణి ప్రభుత్వాన్ని విమర్శించడమే లక్ష్యంగా ప్రతిపక్షాలు బీఆర్ఎస్, బీజేపీ వ్యవహరించడం దురదృష్టకరం. రెండు దఫాల పదేండ్ల కేసీఆర్ పాలనలో సాధించని అభివృద్ధి వెయ్యి రోజుల రేవంత్ రెడ్డి పాలనలో పూర్త వడంతో ఇక ప్రజలు తమను ఆదరించరనే అసహనం బీఆర్ఎస్ లో నెలకొంది అని,కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం సమాఖ్య స్ఫూర్తికి తూట్లు పొడుస్తూ తెలంగాణపై వివక్ష చూపించడం దురదృష్టకరం. రాష్ట్రానికి న్యాయంగా దక్కాల్సిన నిధులు, ప్రాజెక్టులు, విభజన హామీలను తొక్కిపెట్టకుండా కేంద్రం నుంచి రాష్ట్రానికి సహాయ సహకారాలందితే తెలంగాణ రాష్ట్రాభివృద్ధి మరింత వేగవంతంగా అభివృద్ధి చెందుతుంది. ప్రతిపక్షాలు ఎన్ని అవాస్తవాలు ప్రచారం చేసినా కాంగ్రెస్ ప్రభు త్వానికి రోజు రోజుకూ ప్రజాదరణ పెరుగుతుండడంతో తెలంగాణలో మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడమే కాకుండా, రాహుల్ గాంధీ దేశ ప్రధాన మంత్రి కావడం కూడా ఖాయం అని అన్నారు.

# సమాచార శాఖలో పదోన్నతుల పరంపరకు శ్రీకారం

హైదరాబాద్, సెప్టెంబర్ 1: సమాచార పౌర సంబంధాల శాఖలో పదోన్నతుల ప్రక్రియకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. శాఖలోని వివిధ క్యాడర్లలో ఖాళీగా ఉన్న పోస్టులను పదోన్నతుల ద్వారా భర్తీ చేసే ప్రక్రియలో భాగంగా డి.ఎస్. జగన్‌ను అదనపు డైరెక్టర్‌గా, మధుసూదన్‌ను జాయింట్ డైరెక్టర్‌గా పదోన్నతి కల్పిస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది.

తాజా పదోన్నతులతో శాఖలో దీర్ఘకాలంగా పదోన్నతుల కోసం ఎదురుచూస్తున్న అధికారులు, ఉద్యోగుల్లో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి. పైస్థాయి పోస్టుల్లో పదోన్నతులు కల్పించడంతో తదుపరి క్యాడర్లలో ఖాళీల భర్తీకి కూడా మార్గం సుగమం కావడంతో శాఖలో పదోన్నతుల పరంపర కొనసాగేందుకు అనుకూల వాతావరణం ఏర్పడింది.

DPC ప్రక్రియ పూర్తి.. మంత్రి ఆమోదంతో ఉత్తర్వులు

శాఖలోని వివిధ క్యాడర్లలో ఖాళీగా ఉన్న పోస్టులను పదోన్నతుల ద్వారా భర్తీ చేసేందుకు డిపార్ట్‌మెంటల్ ప్రమోషన్ కమిటీ (డిపిసి) ప్రక్రియను పూర్తి చేసింది. అనంతరం పదోన్నతులకు సంబంధించిన ఫైల్ శాఖ మంత్రి ఆమోదం కోసం పంపబడింది.

మంత్రి ఆమోదం లభించడంతో తాజాగా ప్రభుత్వం పదోన్నతులకు సంబంధించిన ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో శాఖలో పదోన్నతుల ప్రక్రియకు అధికారికంగా శ్రీకారం చుట్టినట్లయింది.

డిప్యూటీ డైరెక్టర్లతో పాటు కింది క్యాడర్లకు కూడా అవకాశం

అదనపు డైరెక్టర్, జాయింట్ డైరెక్టర్ స్థాయిలో పదోన్నతులు కల్పించడంతో తదుపరి క్యాడర్లలో ఖాళీలు ఏర్పడి, వాటిని నిబంధనల ప్రకారం పదోన్నతుల ద్వారా భర్తీ చేసేందుకు అవకాశం ఏర్పడింది.

ముఖ్యంగా డిప్యూటీ డైరెక్టర్ పోస్టులతో పాటు కింది స్థాయి క్యాడర్లలోనూ పదోన్నతుల ప్రక్రియ ముందుకు సాగేందుకు తాజా ఉత్తర్వులు దోహదపడనున్నాయి. దీంతో పైస్థాయి నుంచి కింది స్థాయి వరకు వివిధ క్యాడర్లలో పదోన్నతులకు మార్గం సుగమమవుతుందని శాఖ అధికారులు, ఉద్యోగులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

28 ఏళ్ల సర్వీసు ఉన్న అధికారులకు ఆశలు

సమాచార పౌర సంబంధాల శాఖలో దాదాపు 28 సంవత్సరాలుగా సేవలందిస్తున్న అసిస్టెంట్ డైరెక్టర్ స్థాయి అధికారులు సైతం తదుపరి పదోన్నతుల కోసం చాలాకాలంగా ఎదురుచూస్తున్నారు.

వివిధ క్యాడర్లలో పదోన్నతులు పరస్పరం అనుసంధానమై ఉండటంతో పైస్థాయి పదోన్నతులు పూర్తయితే తదుపరి స్థాయిల్లోనూ ప్రమోషన్లకు అవకాశం ఏర్పడుతుంది. తాజా పదోన్నతులతో ఈ ప్రక్రియకు అవసరమైన కదలిక ప్రారంభమైంది.

ఉద్యోగుల విజ్ఞప్తులకు సానుకూల స్పందన

శాఖలో పదోన్నతుల ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులు, ఉద్యోగులు పలుమార్లు ఉన్నతాధికారులను, శాఖ మంత్రిని కలిసి విజ్ఞప్తులు చేశారు. వారి విజ్ఞప్తులకు సానుకూలంగా స్పందిస్తూ ప్రభుత్వం తాజాగా పదోన్నతులు కల్పించడం పట్ల ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# బీజేపీ కార్యాలయంపై దాడిని నిరసిస్తూ సీఎం దిష్టిబొమ్మ దహనం

**-మండల బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో 161వ నంబర్ జాతీయ రహదారిపై శివంపేట శివారులో**

చౌటకూర్, సెప్టెంబర్ 1 (విజన్ ఆంధ్ర) : పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని, పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా యువమోర్చా (బీజేవైఎం), బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం చౌటకూర్ మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ... ప్రజల్లో బీజేపీకి పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేక కాంగ్రెస్ పార్టీ తమ కార్యకర్తలను ప్రోత్సహించి బీజేపీ కార్యాలయంపై దాడి చేయించిందని ఆరోపించారు. కార్యాలయంలో ఎవరూ లేని సమయంలో దాడికి పాల్పడటం పిరికిపంద చర్య అని తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనకు నిరసనగా సంగారెడ్డి జిల్లా బీజేవైఎం, చౌటకూర్ మండల బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో 161వ నంబర్ జాతీయ రహదారిపై శివంపేట శివారులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే బీజేపీ, బీజేవైఎం ఆధ్వర్యంలో పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు ప్రవీణ్ ముదిరాజ్, జిల్లా కార్యదర్శి నవాబుపేట భూమయ్య, మండల ప్రధాన కార్యదర్శి పుట్టి మోహన్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు బొర్రా ప్రవీణ్ యాదవ్, నాయకులు ప్రభు గౌడ్, జగన్ రెడ్డి, కార్తీక్ గౌడ్, మాణిక్యం, వెండికోల్ చాకలి శివ, నవీన్ కుమార్, చందాపురం దేవేందర్, దేవులపల్లి అయోధ్య, ప్రవీణ్ రెడ్డి, సాయి కృష్ణ, ముదిరాజ్ రమేష్, మల్లేశం మంగలి తదితరులతో పాటు మండలంలోని వివిధ గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

# కల్వకుర్తిలో ఘనంగా ప్రారంభమైన పోచమ్మ బోనాల జాతర

**తొలిరోజు నజరు బోనం, పట్టణ గౌడ సంఘం ఆధ్వర్యంలో పోతురాజు స్వామికి వీరబోనం -**



తెలంగాణ స్టేట్ బ్యూరో, ఆగస్ట్ 01,విజన్ ఆంధ్ర: ఆషాఢం ముగిసినా తెలంగాణలో బోనాల సందడి కొనసాగుతోంది. శ్రావణ మాసంలోనూ అమ్మవారి జాతరలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలో కొలువైన పోచమ్మ తల్లి బోనాల జాతర నేడు ఘనంగా ప్రారంభమైంది. తొలిరోజు ప్రత్యేకత – నజరు బోనంతో శ్రీకారం

సంప్రదాయం ప్రకారం తొలిరోజు నజరు బోనంతో జాతరకు శ్రీకారం చుట్టారు. భక్తులు తమ మొక్కులు చెల్లించుకుంటూ అమ్మవారికి నజరు బోనం సమర్పించడంతో వేడుకలు మొదలయ్యాయి. తెల్లవారుజాము నుండే మహిళలు బోనాలతో ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు.

పట్టణ గౌడ సంఘం ఆధ్వర్యంలో పోతురాజు స్వామికి వీరబోనం – జాతరలోనే ప్రధాన ఆకర్షణగా నిలిచిన పట్టణ గౌడ సంఘం ఆధ్వర్యంలో పోతురాజు స్వామికి వీరబోనం అత్యంత వైభవంగా జరిగింది. అమ్మవారికి రక్షగా నిలిచే పోతురాజు స్వామికి గౌడ సంఘం సభ్యులు పానుగంటి శ్రీనివాస్ గౌడ్, సోమయ్య గౌడ్, రఘు రాములు గౌడ్,స్వామి గౌడ్,వెంకటయ్య గౌడ్, కార్వంగ శ్రీనివాస్ గౌడ్, కాకనూరి వెంకటయ్య గౌడ్, జంగయ్య గౌడ్, గిరి గౌడ్ యూత్ సభ్యులు భక్తి శ్రద్ధలతో వీరబోనాన్ని సమర్పించారు. డప్పు వాయిద్యాలు, శివసత్తుల పూనకాల నడుమ గౌడ సంఘం సభ్యులు వీరబోనాన్ని తలపై ఎత్తుకుని ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. పోతురాజు స్వామికి వీరబోనం సమర్పించడం కల్వకుర్తి బోనాల్లో అనాదిగా వస్తున్న ఆచారం కావడం విశేషం. ఈ వీరబోనాన్ని తిలకించేందుకు పట్టణ ప్రజలు తరలివచ్చారు.

ఆనంద్ గౌడ్ ఆహ్వానంతో ఎడిటర్ బృందం హాజరు

ఈ తొలిరోజు వేడుకలకు విజన్ ఆంధ్ర పత్రిక ఎడిటర్ నరేందర్, డెస్క్ ఇంచార్జ్ మహేష్ ఆనంద్ గౌడ్ ఆహ్వానం మేరకు హాజరయ్యారు. పోచమ్మ అమ్మవారిని, పోతురాజు స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పూజారులు వారికి హారతి ఇచ్చి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం దేవస్థాన కమిటీ సభ్యులు శ్రీను,బొట్టు రాజు వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు.

అనంతరం ఆనంద్ గౌడ్ గారి ఇంటి వద్ద తీసిన ప్రత్యేక బోనం కార్యక్రమంలో ఎడిటర్ బృందం పాల్గొన్నారు.

# విద్యార్థుల భద్రత, ఆరోగ్యం, విద్యపై ప్రత్యేక దృష్టి సారించాలి

## – స్థానిక సంస్థల అదన కలెక్టర్ మధుసూదన్ నాయక్

మహబూబ్ నగర్ : జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో (ఖ+దీఎ) విద్యార్థుల భద్రత, ఆరోగ్యం, పరిశుభ్రత, విద్యా ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అధికారులను ఆదేశించారు.

మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో హాస్టల్ సంక్షేమ అధికారులు, గురుకుల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఖ+దీఎ ప్రత్యేక అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వసతి గృహాలు, పాఠశాలల్లో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, పారిశుధ్యం, ఆరోగ్యం, విద్యాబోధన, భద్రతా చర్యలపై సమీక్షించారు.

వసతి గృహాలు, పాఠశాలల పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. చెత్త, పిచ్చిమొక్కలు, పొదలు తొలగించి పాములు, విషపురుగులు సంచరించకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అన్నారు. విద్యార్థుల ఆరోగ్యానికి సంబంధించిన ఏ సమస్య తలెత్తినా వెంటనే స్పందించి అవసరమైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.

విద్యార్థుల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని స్పష్టం చేశారు. జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలు, గురుకులాలు, ఖ+దీఎల్లో సుమారు 25 వేల మంది విద్యార్థులు ఉన్నారని, వారి భవిష్యత్తును తీర్చిదిద్దడంలో అధికారులు, ఉపాధ్యాయుల పాత్ర కీలకమని పేర్కొన్నారు.

విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, కమ్యూనికేషన్ నైపుణ్యాలు పెంపొందించేలా వారానికి ఒకసారి మోటివేషన్ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. స్లిప్ టెస్టులు, గ్రూప్ డిస్కషన్లు నిర్వహించి విద్యార్థుల ప్రతిభను మెరుగుపరచాలని తెలిపారు. ఆంగ్ల భాషపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రతిరోజూ ఆంగ్ల పాఠాలు ప్రారంభించే ముందు 10 నుంచి 15 నిమిషాల పాటు ప్రాథమిక వ్యాకరణ అంశాలను బోధించాలని సూచించారు. విద్యార్థులకు ఆంగ్లంలో మాట్లాడే అవకాశాలు కల్పించాలని అన్నారు.

విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించాలని, నెలకు ఒకసారి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. బాలికల వసతి గృహాల్లో పరిశుభ్రత, వ్యక్తిగత ఆరోగ్యం, భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.

అధికారులు 15 రోజులకు కనీసం ఒకసారి తమ పరిధిలోని వసతి గృహాలు, పాఠశాలలను సందర్శించి విద్యార్థులతో బసచేసి పరిస్థితులను పరిశీలించాలని అదనపు కలెక్టర్ కోరారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తును అధికారులపై నమ్మకంతో అప్పగిస్తున్నారని, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.

ఈ సమావేశంలో షెడ్యూల్ కులాల అభివృద్ధి సంస్థ అధికారి సునీత, బి.సి సంక్షేమ అభివృద్ధి సంస్థ అధికారి విష్ణు నందన్, జి.సి.డి.ఓ ఆశ్ర ఖాద్రి, హాస్టల్ వెల్ఫేర్ ఆధికారులు, కె. జి. బి. వి ప్రత్యేక అధికారులు, గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## డాకూరి గ్రామంలో వెలసిన శ్రీ పోచమ్మ తల్లి బోనాల పండుగ ఘనంగా జరిగింది.

జోగుపేట విజయనగర సెప్టెంబర్ 01 : డాకూరు గ్రామంలో వెలసిన శ్రీ పోచమ్మ తల్లికి జరుగుతున్న బోనాలు పండుగ లో భాగంగా మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ సంగారెడ్డి జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి మంజు జయపాల్ రెడ్డి గారి నివాసం నుంచి అమ్మవారికి బోనం తీశారు ఈ బోనాల పండుగ లో పాల్గొన్న మాజీ డిసిసిబి వైస్ చైర్మన్ పి. జైపాల్ రెడ్డి, సినీ హీరో పి. జయంత్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ డిబి నాగభూషణం, సర్పంచ్ వసంత్ రెడ్డి, బి ఆర్ ఎస్ నాయకులు అర్జునయ్య, మాజీ సర్పంచ్ సీనియర్ నాయకులు నాయకులు తెలంగాణ ఉద్యమకారుడు శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యలయం ఎదుట టిజీఈజేఏసి నిరసన

**- జీవో 25 ని సవరించాలి**

**- టీ.ఎస్.యు.టీ.ఎఫ్ జిల్లా కార్యదర్శి కనక రాజు**

రేగోడ్ (మెదక్): రేగోడ్ మండల తహసీల్దార్ కార్యాలయం ముందు టిజీఈజేఏసి పిలుపు మేరకు మంగళవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టీ.ఎస్.యు.టీ.ఎఫ్ జిల్లా కార్యదర్శి కనక రాజు మాట్లాడుతు ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయుల న్యాయపరమైన డిమాండ్లను తీర్చాల అన్నారు. అందులో భాగంగా ఉపాధ్యాయులకు రావలిసిన 6 డిఏ లను వెంటనే విడుదల,పార్క్ పీఆర్సి అమలు, సీపీస్ రద్దు ఒపీఎస్ అమలు, ఎన్.ఈ.హెచ్.ఎస్ ను సమర్థవంతంగా అమలు చేయాలి, 2000 కోట్ల బకాయిలు, విడుదల చేయాలి, జీవో 25 ని సవరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీ.ఎస్.యు.టీ.ఎఫ్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శి ఏ.అశోక్, సిహెచ్ దినాకర్, కోశాధికారి ప్రతాప్,మండల బాధ్యులు నవీన్ కుమార్ ,శివకుమార్, రాజశేఖర్, తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యోగ,ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**- రేగోడు మండల పిఆర్టియు అధ్యక్షులు అంజు బాబు**

మెదక్ /రేగోడ్ సెప్టెంబర్ 01(విజన్ ఆంధ్ర ): ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలైన జూా రద్దు, ఙూజ 2003 ఉపాధ్యాయులకు ూూా అమల్పూ=జ సాధనకై రాష్ట్ర శాఖ తలపెట్టిన హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద తలపెట్టిన మహాధర్నాకు బుధవారం రేగోడు మండలం నుండి పిఆర్టియు అధ్యక్షులు అంజు బాబు,పిఆర్టియు సభ్యులు పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు హాజరు కావడం జరిగింది. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం వెంటనే స్పందించి ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఒకవేళ పరిష్కరించని పక్షంలో దశలవారీగా ఉద్యమ కార్యచరణను తీవ్ర తరము చేసి సమస్యలను సాధించడం జరుగుతుందని రేగోడు మండల అధ్యక్షుడు అంజి బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు జిల్లా బాధితులు మండల బాధ్యులు రాజు, వెంకన్న,మంగ్యా, రమేష్, సంజీవ్,మహేష్, సుధాకర్, అజయ్ కుమార్, పూజ, వినోద్ లు పాల్గొన్నారు.

ఉద్యోగ,ఉపాధ్యాయులకు CPS ను రద్దు చేసి OPS అమలు చేయాలని నేడు తెలంగాణ

## రాష్ట్ర వ్యాప్తంగా పెన్షన్ నిరసన

చిన్న శంకరంపేట్ (విజన్ ఆంధ్ర) సెప్టెంబర్ 01:మండలం ప్రాథమిక పాఠశాల గజగట్ల పల్లి, రుద్రారం చిన్న శంకరంపేట్, పరిధిలోని పలు పాఠశాలలో ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నేతలు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. PSHMs రాష్ట్ర ఉపాధ్యక్షులు గాలయ్య, మాట్లాడుతూ సిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ అమలు చేయాలి ఇప్పటికైనా ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యల్ని పరిష్కరించాలి సమస్యను పరిష్కరించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయుల సంఘాల అందర్నీ కూడగట్టి పెద్ద ఎత్తున నిరసన తెలుపుతామని వారన్నారు. ఉపాధ్యాయులు రమేష్, కవిత, సమీర్ జీవన్ తదితరులు నిరసన తెలిపారు.

# రేగోడ్ మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

**- దొంగ హామీలతో ప్రజలను నట్టేట ముంచిన కాంగ్రెస్ పార్టీ**

**- 1000 రోజులు అవుతున్న అమలు కానీ 6 గ్యారెంటీలు...?**

**- 420 మోసాలపై బిఆర్ఎస్ సమరశంఖం మోగింది**

**- మండల ప్రధాన కార్యదర్శి సుంకే రమేష్**

మెదక్ /రేగోడ్ సెప్టెంబర్ 01(విజన్ ఆంధ్ర ): రేగోడ్ మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం అందోల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆదేశాలతో రేగోడ్ మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సుంకే రమేష్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో అబద్దాల హామీలతో గద్దె నెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజాక్షేత్రంలో నిలదీసేందుకు సెప్టెంబర్ 02 నుంచి 08 వరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు పోరుబాటకు సిద్ధమైందమైంది. తెలంగాణ రాష్ట్ర ప్రజల కొరకు ప్రజా గళమై కదం తొక్కుదాం...కాంగ్రెస్ మోసపూరిత పాలనపై తిరగబడదాం... అనే నినాదంతో ముందుకు వెళ్తామని అన్నారు. బుధవారం పార్టీ శ్రేణులంత నియోజకవర్గం కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ నిర్వహించే పోరుబాటకు సిద్ధం కావాలని అన్నారు. మండల పార్టీ మాజీ అధ్యక్షులు వినోద్ కుమార్,ఉపాధ్యక్షులు గోపాల కృష్ణ,మాజీ వట్పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూంరెడ్డి,మండల మాజీ కో ఆప్షన్ మెంబర్ మోహిజ్ పటేల్ ,మండల సర్పంచ్ ల ఫోరం మాజీ అధ్యక్షులు రవీందర్,చౌదర్ పల్లి సర్పంచ్ సురేందర్,మాజీ సర్పంచ్ లు నర్సింలు, తుకారాం నాయక్,పిఏసిఎస్ డైరెక్టర్ రాములు,మండల పార్టీ మైనార్టీ అధ్యక్షుడు బాబా,మండల పార్టీ యూత్ మాజీ అధ్యక్షులు రాజ్ కమల్,గ్రామ పార్టీ అధ్యక్షులు రాచోటి సుభాష్,నర్సింగ్ రావు,మండల ఎస్సి సెల్ అధ్యక్షులు బాలయ్య,మండల యూత్ ఉపాధ్యక్షులు రఘునాథ్,ఉప సర్పంచ్ లు రమేష్,వార్డు సభ్యులు రాజు, సీనియర్ నాయకులు కృష్ణమూర్తి,పండల్ రెడ్డి, హనుమంతు,పాండు నాయక్, రత్నయ్య,కిష్టయ్య,బక్కప్ప,దేవయ్య,వెంకట్ రెడ్డి,,దిగంబర్ రావు, నర్సింగ్ రావు,రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక లారీల కింద నలుగుతున్న ప్రాణాలు




**- వైఏసీ ఆర్టీఐ సమాచారం సేకరణ**

**- వివరాలు వెల్లడించిన మైన్స్ డిపార్ట్‌మెంట్**

హైదరాబాద్, సెప్టెంబర్ 01 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 2020 నుంచి 2025 వరకు ఇసుక లారీల వల్ల జరిగిన ప్రమాదాలు ఎన్ని..? ఎంతమందికి గాయాలు అయ్యాయి. ఎంతమంది చనిపోయారు..? వారి వివరాలను జిల్లాల వారీగా అందించాలని తెలంగాణ మైన్స్ డిపార్ట్‌మెంట్‌కు యూత్ ఫర్ యాంటీ కరప్షన్ నుంచి సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు చేయడం జరిగింది. అందుకు సంబంధించిన సమాచారాన్ని టీజీఎండిసి కార్యాలయం పంపడం జరిగింది. ఆ సమచారాన్ని యూత్ ఫర్ యాంటీ కరప్షన్ పౌండర్ రాజేంద్ర పల్నాటి విడుదల చేశారు.

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఇసుక లారీల ప్రమాదాల కారణంగా 2020 నుంచి 2025 వరకు చనిపోయిన వారు 46 మంది కాగా, గాయాలపాలైన వారు 10 మంది అని సమాచారం ఇవ్వడం జరిగింది.

ఇసుక లారీలు అంటేనే భయం ఏర్పడింది

– రాజేంద్ర వైఏసీ పౌండర్

తెలంగాణ రాష్ట్రంలో ఇసుక లారీలు అంటేనే ప్రజలు భయంతో వణికిపోతున్నారు. పట్టపగలు, అర్ధరాత్రి అనే తేడా లేకుండా ర్యాష్‌గా డ్రైవింగ్ చేస్తూ ప్రజల ప్రాణాలను బలి తీసుకుంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా చాలా గ్రామాలలో ఇసుక లారీల ప్రభావం వలన బయటికి రావాలంటేనే భయపడాల్సిన అవసరం ఏర్పడింది. విద్యార్థులకు, వృద్దులకు ఇసుక లారీల రాకపోకల వలన ఇబ్బందికర పరిస్థితి ఏర్పడుతోంది. ప్రజల ప్రాణాలు కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వం మీదనే ఉందనే విషయంను మర్చిపోకూడదు.. ముఖ్యంగా ఈ క్రింది నిబంధనలను అమలు చేయాలి.



కఠినమైన నిబంధనలు:

నివాస ప్రాంతాలు, విద్యాసంస్థలు ఉన్న మార్గాల్లో ఇసుక లారీల వేగాన్ని నియంత్రించడానికి 'స్పీడ్ గవర్నర్లు' తప్పనిసరి చేయాలి.

నిర్దేశిత సమయాలు :

పట్టణాలు, నగరాల్లో పగటిపూట రద్దీ సమయాల్లో భారీ వాహనాల రాకపోకలపై పూర్తి నిషేధం విధించాలి.

ఓవర్‌లోడింగ్ నియంత్రణ:

సామర్థ్యానికి మించి ఇసుకను రవాణా చేయడం వల్ల బ్రేకులు ఫెయిల్ అయ్యే ప్రమాదం ఉంది. కాబట్టి చెక్‌పోస్టుల వద్ద కఠినమైన తనిఖీలు జరపాలి.

లైసెన్స్ మరియు ఫిట్‌నెస్ తనిఖీలు

లారీ డ్రైవర్లకు సరైన శిక్షణ, లైసెన్స్ ఉన్నాయా లేదా అని చూడటంతో పాటు, మద్యం సేవించి వాహనం నడిపేవారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.

రహదారి భద్రత:

ప్రమాదాలు ఎక్కువగా జరిగే బ్లాక్ స్పాట్స్ గుర్తించి, అక్కడ హెచ్చరిక బోర్డులు, రాత్రి వేళల్లో స్పష్టంగా కనిపించే రేడియం లైట్లు ఏర్పాటు చేయాలి. ప్రజలు కూడా భారీ వాహనాలు ప్రయాణించే మార్గాల్లో వెళ్లేటప్పుడు మరింత అప్రమత్తంగా ఉండటం అవసరం.